కార్మిక లోకం

సి. ఐ. టి. యు. ఆంధ్రప్రదేశ్ కమిటీ మాసపత్రిక

సంపుటి : 13 | జూలై 1987 | వెల 1-00 | సంచిక : 7

ఆగస్టు మూడున...

25 శాతం సభ్యులు చేరితేనే సంఘం ఏర్పడుతుంది. 75 శాతం ఓటేస్తేనే సమ్మె చేసే వీలుంటుంది. చట్ట విరుద్ధమైన సమ్మెను పూనుకుంటే రిజిస్ట్రేషన్ రద్దుఅవుతుంది. యూనియన్ నాయకత్వానికి అనర్హులు. నువ్వు ఏ సంఘంలో సభ్యుడివో యజమానులకు రాసివ్వాలి. నీ జీతంలో కోసి వారు చందాలు కడతారు. ఆ చందాల ఆధారంగా ఏ సంఘం పెద్దదో నిర్ణయిస్తారు. ఆ సంఘమే నీ తరపున ప్రతినిధి ఔతుంది

ఇదిసంఘాలు ఏర్పడకుండా చేసేదారి. సంఘాలను యజమానుల కనుసన్నలలో నడిచేలా తీర్చిదిద్దే తీరు. నాయకత్వంలో ఎవరుండాలో ఇకపై ప్రభుత్వం చెపుతుంది.

సంఘ హక్కుపై నిరంకుశమైన దాడి ఇది.

సమ్మె హక్కును కాలరాచే దారి ఇది.

కార్మికుల న్యాయస్థానాల బదులు పారిశ్రామిక సంబంధాల కమిషన్‌లు ఏర్పడతాయి ఇక. పేరుకు ఒక హైకోర్టు జడ్జీ అధ్యక్షుడు. కమిషన్‌నిండా ప్రభుత్వ, యజమానుల ఏజంట్లు తిష్టవేస్తారు. నీ హక్కులను వారు వ్యాఖ్యానిస్తారు. నీ బలాన్ని వారు నిర్ధారిస్తారు. సంఘ సేవకుల ముసుగులో కార్మిక రంగంలో నిష్ణాతులనే పేరుతో కార్మికుల భవిష్యత్‌నుకలవారి పంచమాంగదళం తేలుస్తుంది.

ఇది నీ హక్కులతో చెలగాటాలాడడం

నీ భవిష్యత్‌ను యజమానుల ఏజంట్లకు అప్పజెప్పడం. మీ వివాదంలో ఈ మేక వన్నె పులులు తీర్పులు చెపుతాయి.

కలవారి సంపద పెంచేవే మన ప్రణాళికలు. ఇది ఇన్నాళ్ళ అనుభవం చెప్పే నిజం. ఆ ప్రణాళికల వ్యయానికి లోటుబడ్జెట్, నోట్ల ముమ్మరం, దేశివిదేశీ అప్పులు నిధుల సేకరణ మార్గాలు. అవేధరలు పెంచుతున్నాయి. మన బ్రతుకులు కుంగదీస్తున్నాయి.

ఈ కుదింపుకు పరిహారం డి.ఏ. అది అందరికీలేదు. ఉన్నవారికీ పూర్తి పరిహారంలేదు. ఆ పరిహారం లెక్కకట్టే తీరుతెన్నులు తప్పని ప్రభుత్వం నియమించిన కమిటీలే చెపుతున్నాయి. అయినా వాటిని సవరించలేదు. సరికదా మరింత దోపిడీగా మరో లెక్కలు తయారైనాయి. అదే 1982=100 అనే బేస్.

ఒక్క 1985 లెక్కల్లోనే కొత్తలెక్కలు 200 పాయింట్లకు పైగా కాజేశాయి. ఒక్కపాయింట్ తేడావస్తే ఒక ప్రభుర్వరంగ కార్మికులు చెల్లించే మూల్యం ఏడాదికి నాలుగుకోట్ల రూపాయలు. 200 పాయింట్ల తేడాకు డి. ఏ పొందే అందరూ చెల్లించే ఖరీదెంత? ఈ దొంగలెక్కల దోపిడీ ఎంత?

సంఘటిత రంగంలోని కార్మికుల మీద దాడి ఇలా సాగుతుంటే, అసంఘటిత రంగంలో వుండేవారి బ్రతుకు సంగతేమిటి?

సంఘటిత రంగంలోని కార్మికులకు షుమారు నాలుగు రెట్ల శ్రామికులు అసంఘటిత రంగంలో వున్నారు. వారికి ఉన్నది కనీస వేతనాల చట్టం. కేరళ, బెంగాల్, త్రిపురలలో తప్ప ఇతరచోట పెరిగే ధరలకు పరిహారం మాటేలేదు. వారి నిజ వేతనాలు కూలిపోతున్నాయి. కనీస వేతనం అంటే బతుకిచ్చే వేతనమన్నా కాదు.

రోజుకు రు. 11 లు కనీస వేతనంగా నిర్ణయించాలని కార్మిక మంత్రులు సిఫార్సు అందుకూ ఆరు నెలలు గడువుపెట్టారు. ఏడాదిలో మూడువందల రోజుల పని దొరికితే ఏడాదికి రు 3300 జీతం వస్తుంది.

1984 ధరవరల్లో రు 7300 కన్నా తక్కువ ఆదాయం వచ్చే కుటుంబాలు నిష్ఠదరిద్రులక్రింద లెక్కని ప్రభుత్వమే చెపుతున్నది.

అసంఘటిత కార్మికులకు ఏడాదికి 3300 చాలంటున్నారు మంత్రులు. దేశ కార్మికులలో అత్యధికులను నికృష్ట దారిద్ర్యంలో వుంచి కలవారి సంపదలు పెంచే ప్రయత్నం ఇది. అందుకే

* కార్మిక చట్టాలలో అభివృద్ధి నిరోధక మార్పులకు నిరసనగా

* దగాకోరు ధరల సూచీకి వ్యతిరేకంగా

* దారిద్ర్యరేఖకు మించి కనీసవేతనం వుండాలని డిమాండు చేస్తూ

1987 ఆగస్టు 3న

సత్యాగ్రహాలు, ప్రదర్శనలు జరపాలని జాతీయ ప్రచారోద్యమ కమిటీ పిలుపు నిచ్చింది. దేశ వ్యాపితంగా, అందరు కార్మికులను కలిపే పిలుపుఇది. సంఘ స్వాతంత్ర్యం కోరే మధ్యతరగతి ఉద్యోగులు సహితం చేయి కలపాల్సిన తరుణం.

అంతా కలసి నినదించండి

చేయిచేయి కలిపి పోరాడండి.

శ్రమజీవుల సమైక్యతకు నీరాజనంపట్టండి.

జులై 31 'ఛలో అసెంబ్లీ' ప్రదర్శనకు లారీ, మోటార్ కార్మికులు కదిలిరండి!

ఆంధ్రప్రదేశ్ లారీ, మోటారు కార్మికుల మహాసభ గత సంవత్సరం కాకినాడలో జరిగినప్పుడు హైదారాబాదులో అసెంబ్లీవద్దకు ప్రదర్శన జరపాలని నిర్ణయించబడింది. లారీ, మోటారు కార్మికుల నెదుర్కొంటున్న సమస్యలపై 30 కోర్కెలను ఆనాడు రూపొందించుకున్నాం. ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న లారీ, మోటారు కార్మికుల పరిస్థితులు అధ్వాన్నంగా వున్నాయి. ఉద్యోగ భద్రతలేదు. కనీస వేతనాలు అమలు జరగవు. చట్టాలు అమలు చేయరు పోలీసు అధికారుల, ఆర్. టి. వో అధికారులు జులుం ఎక్కువ, కేసులు ఎక్కువ, యాక్సిడెంట్లు మరీ ఘోరం. వాహనాలు కండిషన్‌లో వుండవు. రహదారులు అధ్వాన్నంగా వుంటాయి పని గంటలు ఎక్కువ. ఓవర్ టైం వుండవు. సర్వీసు రిజిష్టర్లు వుండవు. క్లీనరు పేరు ట్రిప్‌షీటులో నమోదు చేయరు. సుదూర ప్రాంతాలకు సరుకులు, నిత్యావసరాలు, ప్రయాణీకులను చేరవేసే లారీ, మోటారు కార్మికుల జీవితాలు నిత్యం ప్రమాదమే. ప్రాణాలు కోల్పోయి, వికలాంగులై నెలలు, సంవత్సరాలు గడచినా నష్ట పరిహారం అందవు.

ఇలాంటి దుర్భర జీవితాలను అనుభవిస్తున్న లారీ, మోటారు కార్మికులు సంఘటితమై సంఘాలద్వారా పోరాడితేనే కొన్ని హక్కులు అనేక కేంద్రాల్లో పొందగల్గారు. సంఘాలు లేనిచోట్ల, పోరాడనిచోట్ల యజమానుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసిందే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లారీ, మోటారు కార్మికుల ప్రయోజనాల రక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలి. అందుకొరకు ఆందోళన చేస్తున్నాం ఆలిండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్సు ఫెడరేషన్ కమిటీ విస్తృత సమావేశం మేనెలలో బొంబాయిలో జరిగినప్పుడు దేశవ్యాప్తంగా జులై 25 నుండి 31 వరకు లారీ, మోటారు కార్మికుల కోర్కెలపై ఆందోళన చేయాలని నిర్ణయించింది. మనం కాకినాడ మహాసభలో నిర్ణయించుకున్నాం. పై నిర్ణయాలనుసారం జులై 31 న హైదరాబాదులో జరుగు 'ఛలో అసెంబ్లీ' ప్రదర్శనకు రాష్ట్రమంతటినుండి అన్ని జిల్లాలు, పట్టణాలనుండి వందలాదిగా లారీ, మోటారు కార్మికులు కదలిరావాలని ఆంధ్రప్రదేశ్ లారీ, మోటారు వర్కర్సు ఫెడరేషన్ విజ్ఞప్తి చేస్తున్నది. ఫెడరేషన్ అనుబంధ యూనియన్లు అన్ని ఇప్పటినుండే తగు ప్రచారంగావించి, వాహనాలు ఏర్పాటు చేసుకొని ఎక్కువ సంఖ్యలో హైదరాబాదువచ్చి 'ఛలో అసెంబ్లీ ప్రదర్శనలో పాల్గొనాలని కోరుతున్నాం.

ప్రధాన కోర్కెలు

— మోటారు వెహికల్స్ చట్టం, మోటారు ట్రాన్స్‌పోర్టు వర్కర్సు చట్టాలను కార్మిక ప్రతినిధులతో చర్చించి ప్రయోజనకరంగా సవరించాలి.
— కార్మిక ప్రతినిధులతో ద్వైపాక్షిక, త్రైపాక్షిక కమిటీలద్వారా కనీస వేతనాలు, స్కేల్సు నిర్ణయించాలి. ఈలోగా తాత్కాలిక భృతిగా 100 రూపాయలు ఇవ్వాలి.
— కరువుభత్యం ఇవ్వాలి. జీవితావసరాల ధరలు తగ్గించాలి. కనీస వేతనాలు అమలు పర్చాలి. దినభత్యం పెంచాలి.
— సర్వీసు రిజిష్టర్లు ఖచ్చితంగా అమలు పర్చాలి ఉద్యోగ భద్రత వుండాలి.
— క్లీనరు పేర్లు ట్రిప్‌షీట్సులో వుండాలి
— పని గంటలు అమలుపర్చాలి. ఓవర్ టైమ్ ఇవ్వాలి. సెలవులు యూనిఫారంలు ఖచ్చితంగా ఇవ్వాలి.
— **సంఖ్యతో నిమిత్తం లేకుండా కార్మికులకు కార్మిక చట్టాలను వర్తింపచేయాలి.**
— పోలీసు అధికారుల, ఆర్.టి వో అధికారులవేధింపుచర్యలువుండకూడదు
— కార్మికుల భద్రతకు తగు చర్యలు గైకొనాలి.
— ప్రమాదాల సందర్భంలో నష్ట పరిహారం జాప్యం లేకుండాచెల్లించాలి.
— లైసెన్సు ఫీజులు తగ్గించాలి.
— పెట్రోలు, డీజిల్, స్పేర్‌పార్టుస్, మోటార్ మిషన్స్, ట్యూబులు, టైర్లు వగైరాలపై ఎక్సైజుపన్నులు తగ్గించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించిన అధిక పన్నులు తగ్గించాలి.

హిమాచల్ ప్రదేశ్

హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర సిఐటియు మూడవ మహాసభ మే 2 నుండి రెండు రోజులపాటు సిమ్లాలో జరిగింది. ఆకర్షణీయమయిన పెద్ద ప్రదర్శన ఈ సందర్భంగా నిర్వహించారు. ఆటంకాల నధిగమిస్తూ రాష్ట్ర సిఐటియు పురోగమిస్తున్నది.

కాశ్మీరు

నాల్గవ వేతన సంఘ సిఫారసులు తమకు వర్తింపచేయాలని జమ్ము-కాశ్మీరులోని ప్రభుత్వోద్యోగులు రెండున్నర లక్షల మంది ఆందోళన చేస్తున్నారు. సంపత్ ప్రకాష్ నాయకత్వంలోని స్వల్పవేతన ఉద్యోగుల ఫెడరేషన్ పిలుపుపైన ఈ ఆందోళన సాగుతున్నది.

జూన్ నెల 9న మూకుమ్మడి సెలవు పెట్టారు; ప్రదర్శన జరిపారు అత్యవసర సర్వీసుల్లోని ఉద్యోగులు కూడ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. మొత్తం 12 జిల్లాల్లోని ఉద్యోగులు ఆందోళనలో పాల్గొన్నారు. 4వ వేతనసంఘ సిఫారసులను అమలు జరుపుతానని వాగ్దానం చేసిన ఫరూక్ అబ్దుల్లా మాట నిలబెట్టుకోవాలని కోరుతున్నారు. 144వ సెక్షను విధించినా లెక్కపెట్టక జూన్ 9న 10 వేలమంది ప్రదర్శనలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగసభకు 20 వేల మంది హాజరైనారు.

ప్రదర్శనను ఉద్యోగుల ఐక్యతను గమనించిన ముఖ్యమంత్రి ఉద్యోగ నాయకులను చర్చలకు ఆహ్వానించి వేతన సంఘ శిఫారసుల అమలుకు హామీయిచ్చారు.

కార్మికవర్గ ఐక్యత నేటి అవసరం

కాన్ ఫెడరేషన్ దాని స్వరూపం

కార్మిక సంఘాల ఐక్యత:-

కాన్పూర్ మహాసభ తరువాత కాలంలో పెరిగిన కార్మిక సంఘాల ఐక్యతను ఈ 6వ మహాసభ గుర్తించింది. ఎన్‌సిసి ఇచ్చిన అన్ని పిలుపులకు ప్రతిస్పందన ఉత్సాహకరంగా ఉన్నది. అయితే జాతీయ ప్రచార కమిటీకి బయటకూడా ఎన్నో కార్మిక పోరాటాలు ఇతర సంఘాల నాయకత్వాన జరిగాయి అన్నది వాస్తవం.

కార్మిక సంఘాల ఐక్యత అన్నది నేటి దేశ కాలపరిస్థితులలో అత్యవరసరమైన ఎతుగడ ఇది గుర్తించి మన సి.ఐ.టి.యు. రాష్ట్రకమిటీలు ఇతర అనుబంధసంఘాలు అన్నీకూడా ఎన్ని అడ్డంకులు ఉన్నప్పటికీ, అన్ని కష్టాలనధిగమించి కృతనిశ్చయంతో ఐక్య పోరాటాల నిర్మాణానికై కృషి చేశాయి. ఈ కృషి ఐక్య ఉద్యమాల చైతన్యాన్ని ముందుకు తీసుకెళ్ళింది. ఇందుకు అన్ని కమిటీలను ఈ 6 వ మహాసభ అభినందిస్తున్నది. ఈ కృషిలో తోడ్పడ్డ ఎన్.సి.సిలో ఉన్న ఇతర భాగస్వామ్య సంఘాలను కూడా మహాసభ అభినందిస్తున్నది.

అయితే నేటి అవసరాలకు తగినట్టుగా ఇంకా ఐక్యఉద్యమాలు ఎదగలేదు అన్నది ఈ మహాసభ ఉద్దేశ్యం. కార్మిక వ్యతిరేక ప్రభుత్వ విధానాలను తిప్పికొట్ట గలిగే స్థాయికి ఐక్య కార్మిక ఉద్యమం పెరగలేదు. ఆర్థికసంక్షోభపు ఫలితాలను కార్మిక వర్గం మీదకి నెట్టే పెట్టుబడిదారుల ప్రయత్నాలను వమ్ము చేయగలిగే శక్తిని ఐక్య కార్మిక ఉద్యమం సంతరించుకోలేదు. అందుకే, కార్మికోద్యమ ఐక్య పోరాటాన్ని ఇంకా దృఢతరం చేయటానికి ఈ మహాసభ నిశ్చయించింది.

ఎన్.సి.సి (NCC) తో ప్రమేయంగా ఎన్నో పోరాటాలు ఇతర సంఘాల, ఫెడరేషన్ల నాయకత్వాన జరుగుతున్నాయి. ఎన్.సి.సి. నిర్మాణ స్వరూపం కొన్ని కేంద్రసంఘాల వరకే పరిమితమై ఉన్నది.ఇది చాలదు. ఎన్.సి.సి. విస్తృతం కావాలి. ఇతర సంఘాలను, ఉద్యోగ, కార్మిక ఫెడరేషన్లను తనలో కలుపుకోగలిగేంత విస్తృతం కావాలి. పాక్షికమయిన అయిష్టాలతో, ఏదోరకమయిన ఊగిసలాటలతో ఈ పరిధిని కుంచించ రాదు. 'ఐక్యత' నేటి చారిత్రక అవశ్యకత.

అందుకే అన్ని కార్మిక సంఘాలతో, ఇతర పారిశ్రామిక ఫెడరేషన్లతో కలిసిన 'కాన్ఫెడరేషను' ఏర్పాటు కావాలి. అక్కడ అన్ని సమస్యలు చర్చించుకోవచ్చు.సమిష్టి నిర్ణయాలు చేసుకోవచ్చు. సంఘటితంగా ఆ 'కాన్ఫడరేషను'నీడన పోరాటాలు చేయవచ్చు. ఏ ఒక్కసంఘం కూడా తన ప్రత్యేకతను వదులు కోవల్సిన అవసరం లేదు. చర్చలు అభిప్రాయాల మార్పిడి సహజంగా ఉద్యమాలకు ఒక నూతన దృక్పథాన్ని కలుగ చేస్తుంది. ఈ 6 వ సి.ఐ.టి.యు మహాసభ 'కార్మికసంఘాల కాన్ఫడరేషను' కు పిలుపును పునరుద్ఘాటిస్తున్నది. ఈ పిలుపును 'ఐక్యత' పట్ల శ్రద్ధ ఉన్న అందరూ అందుకుంటారని సి.ఐ.టి.యు. ఆశిస్తున్నది.

నూతన మందుల విధానం

నూతన ఆర్థిక విధానపు దారిలోనే సాగుతున్న ప్రభుత్వపు నూతన మందుల విధానాన్ని ఈ మహాసభ తిరస్కరిస్తున్నది. బహుళజాతి మందుల కంపెనీల జాతి వ్యతిరేక పాత్రను హాథీ కమిటీ బట్టబయలు చేసింది. ఆ కంపెనీలనన్నింటిని జాతీయం చేయాలని హాథీ కమిటి సిఫార్సు చేసింది. కాని ఆ కమిటీ సిఫార్సులను కాలదన్ని నూతన మందుల విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. (OPPI) అనే బహుళజాతి మందుల సంస్థల సంఘపు ఒత్తిళ్ళకు లొంగి మందుల తయారీలో ప్రభుత్వరంగ సంస్థల (IDPL) పాత్రను కుదించి వేసింది. ధరలను పెంచటానికి అంగీకరించటమే కాకుండా అన్ని రకాల నిబంధనలను తొలగించింది. దిగుమతివిధానాన్ని సడలించి ఫెరా, ఎమ్.ఆర్.టి.పి లాంటి సంస్థలు ప్రభుత్వ అనుమతి లేకుండానే ఎలాంటి సూత్రీకరణలతోనయినా మందులను తయారు చేసుకోవచ్చు అని అనుమతిచ్చింది. అస్వాభావిక, అనారోగ్యకర నిషేదించబడ్డ మందులను కూడా భారత దేశంలో అమ్ముతున్నాయి, బహుళజాతి మందుల కంపెనీలు. ఈ దుర్మార్గపు పద్ధతిని నియంత్రించటానికి కూడా ప్రభుత్వం ఒప్పుకోలేదు.

ప్రభుత్వం యొక్క నూతన మందుల విధానం, కార్మికులను, ప్రజలనుదోచి గుత్త పెట్టుబడిదారుల, బహుళజాతి సంస్థల ప్రయోజనాలను కాపాడటానికి ఉద్దేశించబడినదే దేశ స్వావలంబనను, స్వదేశీ విధానాల్ని ఇది మరింత దెబ్బతీస్తుంది. గుత్త పెట్టుబడిదారుల, బహుళ జాతి సంస్థల పోటీకి తట్టుకోలేక చిన్న మధ్య తరగతి మందుల సంస్థలు నాశనమవుతాయి.

ఈ మహాసభ నూతన మందుల విధానాన్ని ఖండిస్తున్నది. మొత్తం బహుళజాతి మందుల కంపెనీలను జాతీయం చేయాలని మహాసభ డిమాండు చేస్తున్నది. దేశంలోని వైద్యుల సంఘాలతో, మేధావులతో, కార్మిక సంఘాలతో ఇతర సైంటిస్టులతో చర్చించి ప్రభుత్వం ప్రజల శ్రేయస్సుకు అనుకూలంగా మందుల విధానాన్ని తయారు చేయాలని డిమాండు చేస్తున్నది. మందుల తయారీలో బహుళజాతి సంస్థలకు వ్యతిరేకంగా పోరాడుతున్న అఖిల భారత రసాయనిక, ఫార్మాస్యూటికల్ ఉద్యోగుల

అసంఘటిత రంగ కార్మికులను సంఘటితం చేయాలి

సమాఖ్య మరియు 'మెడికల్ రిప్రజెంటేటివ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా'ను ఇంకా ఇతర సంఘాలను ఈ మహాసభ అభినందిస్తున్నది. ప్రజాప్రయోజనాల కనుగుణంగా ప్రత్యామ్నాయ మందుల విధానంకోసం పోరాటాన్ని ముందుకు తీసుకుపోవటానికి ఏర్పడిన మందుల విధానంకోసం జాతీయ ప్రచార కమిటీని ఈ మహాసభ హృదయ పూర్వకంగా ఆహ్వానిస్తూ సిఐటియు తన పూర్తి సహకారాన్ని అందచేస్తుంది.

అసంఘటిత కార్మిక వర్గం

అసంఘటిత కార్మిక వర్గపు జీవితాలను ఏమాత్రం మెరుగుపరచలేని ఈ భారత ప్రభుత్వపు విధానాలను సి.ఐ.టి.యు 6వ మహాసభ ఖండిస్తున్నది. అత్యంత నికృష్టమయిన దోపిడీకి గురిఔతున్న ఈ అసంఘటిత కార్మికవర్గం మొత్తం శ్రమ జీవుల్లో నూటికి 90 శాతం. కనీసమయిన సాంఘిక భద్రత కూడాలేని దరిద్రపు పరిస్థితులలో పనిచేస్తున్నది అసంఘటిత కార్మికవర్గం. తప్పలతడకలుగా ఉన్న చట్టాలు ఎన్ని ఉన్నా అవి చాలవు. ఉన్న కనీస చట్టాలను అమలుచేసే నాధుడులేడు. కనీసవేతనాలు, డియర్‌నెస్సు అలవెన్సు, ఇతర కార్మికచట్టం ఏవీ అమలు కావు. చేయాలని డిమాండు చేస్తే, కార్మికులపై యాజమాన్యం తన గూండాలద్వారా క్రూర నిర్బంధాన్ని ప్రయోగిస్తుంది. దానికి తోడు పోలీసు యంత్రాంగంకూడా కార్మికులపై దమనకాండను అమలు చేస్తున్నది.

విశ్వవ్యాప్తంగా ఉన్న ఈ సంఘటిత కార్మిక వర్గాన్ని 'కార్మిక ఉద్యమం' ఇప్పటివరకు చాలా అశ్రద్ధ చేసింది. ఈ వర్గాన్ని కలుపుకురానిదే "కార్మికోద్యమ ఐక్యతాబలం' పెరగదు. అన్ని రాష్ట్ర కమిటీలు కూడా అసంఘటిత కార్మికవర్గాన్ని, సంఘటిత కార్మిక ఉద్యమంలోనికి తీసుకురావటానికి ప్రణాళికలు తయారు చేసుకొని కార్యక్రమాలు తీసుకోవాలి అని ఈ మహాసభ నిర్దేశిస్తున్నది.

సేఫ్టి, వృత్తిపరమయినజబ్బులు మరియు వాతావరణకాలుష్యం :

వివిధ పరిశ్రమల్లో పెరుగుతున్న ప్రమాదాల సంఖ్య పట్ల మహాసభ తన ఆందోళనను తెలియపరుస్తున్నది. ఈ ప్రమాదాలవల్ల ఏటా ఎన్నో మరణాలు సంభవిస్తున్నాయి. ఒక్క సంఘటిత పారిశ్రామిక రంగంలోనే ఏటా 3.5 లక్షల ప్రమాదాలు సంభవిస్తున్నాయని అందులో 865 సందర్భాల్లో మరణాలు సంభవిస్తున్నాయని గణాంక వివరాలు తెలుపుతున్నాయి. లాభాపేక్షతో కనీసమయిన రక్షణ సౌకర్యాలుకల్పించకుండా బహుళజాతి సంస్థలు మరియు భారతీయ బడా పారిశ్రామిక వేత్తలు కార్మికులను ప్రమాదకరమయిన పరిస్థితుల మధ్య పని చేయిస్తున్నారు. కార్మికులు, కార్మిక సంఘాలు ఎప్పుడయినా నిరసన తెలిపితే యాజమాన్యపు కోపానికి గురవుతారు. అరిగిన యంత్రాలు, కనీసమయిన రక్షణ సదుపాయాలలోపం, ప్రమాదాలకు కారణాలు కాగా అందుకు బాధ్యులయిన యజమానులు అతి తేలిగ్గా ప్రభుత్వ వత్తాసుతో తప్పించుకోగలుగుతున్నారు.

ఇక అసంఘటితరంగంలో అపాయాలు ఎన్ని జరుగుతున్నాయి అందులో గాయాలెన్ని, మరణాలెన్ని అని లెక్కలుగట్టే నాధుడేలేడు కూలీల పని పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయి, రక్షణ సదుపాయాలున్నాయా అని తనిఖీ చేయగలిగే యంత్రాంగమే లేదసలు.

ఈ ప్రమాదాలే కాకుండా కార్మికులు తమ వృత్తిపరంగా వచ్చే వ్యాధులకుకూడా లోనవుతున్నారు. ఊపిరితిత్తులకు సంబంధించిన, కాలేయానికి సంబంధించిన, మెదడుకు సంబంధించిన ఎన్నోరకమయినజబ్బులు, కార్మికులకు, తమ తమ వృత్తులలో పనిచేస్తున్నక్రమంలో సంక్రమిస్తున్నాయి. ఇటు యాజమాన్యం కాని, ప్రభుత్వం కాని ఇలాంటి సమస్యల గురించి పట్టించుకోవటంలేదు.

ఇక వాతావరణ కాలుష్యం :- మొత్తంగుత్త పరిశ్రమాధిపతులు మరియు బహుళజాతి సంస్థలు ప్రభుత్వంతోబాటుగా నేరస్తులే. పరిశ్రమలనుంచి వచ్చే విషవాయువులు గాలినంతా విషపూరితంచేసి మొత్తం ప్రజాజీవితాన్నే నాశనంచేస్తున్నది.

ప్రభుత్వం యొక్క క్రూర నిర్లక్ష్య వైఖరిని ఈ మహాసభ ఖండిస్తున్నది. 2000 మందిని బలిగొన్న భోపాల్ దుర్ఘటననుండి పాఠాలు నేర్చుకోలేదు. ఆ తరువాతకూడా దేశంలో వివిధ పరిశ్రమల్లో ఎన్నో ప్రమాదాలు జరిగాయి. ఈ కాలుష్య నివారణకు రక్షణ సౌకర్యాలు కల్పించటానికి, ప్రమాదాలు నివారించటానికి చట్టాలు ఎన్ని ఉన్నా వాటిని సరిగ్గా అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నది. కార్మికుల ప్రాణాలను బలి పెడుతున్నది. పెట్టుబడిదారుల డబ్బు రక్షణ కొరకు పరిశ్రమలను ఆధునీకరించాలి అని పలవరించటం తప్పితే కార్మికుల ప్రాణ రక్షణకోసం సదుపాయాలను ఆధునీకరించేట్టుగా బహుళజాతి సంస్థలను, గుత్త పెట్టుబడిదారులపై ఒత్తిడి తేవటంలేదు ప్రభుత్వం చట్టంలోఉన్న నిబంధనలు కనీసం అమలు

సి.ఐ.టి.యు ఆరవ మహాసభ తీర్మానాలు

గ్రామీణ పేదల పోరాటాలకు మద్దత్తు

జరుగుతున్నాయా అన్నది తనిఖీ చేయటానికి చాలినంతమంది ఫ్యాక్టరీ పర్యవేక్షకులుగాని, వైద్యులనుగాని ఇప్పటివరకు నియమించబడలేదు.

ప్రమాదాలను, వృత్తిపరంగా సంక్రమించే వ్యాధులు, వాతావరణ కాలుష్యాన్ని అరికట్టటానికి పూర్తిగా నిర్మూలించటానికి ప్రభుత్వం సరైన చట్టాలు చేయాలని, రక్షణసౌకర్యాలుకల్పించాలనిబాధ్యులయిన యాజమాన్యాన్ని శిక్షించాలని ఈ మహాసభ డిమాండు చేస్తున్నది. ఇందుకై ఉద్యమాలు నిర్మించాలని కార్మికులను కదలించాలని అన్ని అనుబంధ సంఘాలను, రాష్ట్ర కమిటీలను ఈ మహాసభ ఆదేశిస్తున్నది.

*　　*　　*

ఇటు ప్రభుత్వ యంత్రాంగం-అటు భూస్వాములగుండాల దమన కాండను ఎదుర్కొంటూ రైతులు - వ్యవసాయ కూలీలు ఎన్నో వీరోచిత పోరాటాలు సాగిస్తున్నారు. వారందరికీ ఈ మహాసభ విప్లవ జేజేలు పలుకుతున్నది. వారి పోరాటాలకు పూర్తి సహకారాన్నిస్తుంది ఈ మహాసభ. హరిజన గిరిజనుల మీద-గ్రామీణ రైతాంగం పైన వారి మహిళలపైన బాహాటంగా దాడులు సాగించటానికి 'భూమిసేన'లు నిర్మించుకున్న భూస్వాములతో పొత్తుపెట్టుకొని వాళ్ళ దోపిడీని సాగించుటకు తోడ్పడుతున్న ఈ ప్రభుత్వపు విధానాల్ని 6వ సిఐటియు మహాసభ నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నది. వ్యవసాయ కార్మికుల రక్షణకోసం చట్టాన్ని చేయటానికి నిరాకరించినఈప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తుంది. పోలీసు కాల్పులలో భూస్వాముల గుండాల దాడులలో మరణించిన ఎందరో వ్యవసాయ కార్మికులకు ఈ మహాసభ శ్రద్ధాంజలి ఘటిస్తున్నది.

ఓవేపున విచ్చిన్న కరశక్తులు దేశాన్ని పట్టి పీడుస్తుంటే, మరోవేపున రైతాంగం దేశవ్యాప్తంగా తమ న్యాయమయిన కోర్కెల సాధనకోసం వీరోచితమయిన పోరాటాలు చేస్తున్నారు. గిట్టుబాటు ధరలు -వి - కనీసవేతనాలకోసం-నిత్యవసర వస్తువులు సరసమయిన ధరలకు ఇవ్వాలని - భూసంస్కరణల కోసం-సంవత్సరమంతా పనికల్పించాలనీ-ఇటు పంజాబ్ నుండి కేరళ వరకు అటు త్రిపుర నుండి మహారాష్ట్ర వరకు దేశం నలుమూలలా కుల మత జాతి భేదాలు లేకుండా రైతు-కూలీలు పోరాటాల్లో పాల్గొంటున్నారు. వారందరికీ ఈ మహాసభ అభినందనలు. తమ కోర్కెల సాధన కోసం రైతు-కూలీలను ఒక్కటి చేసి నడిపించే ప్రయత్నం చేస్తున్న వివిధ కిసాన్ సభలను-వ్యవసాయ కూలీల సంఘాలను ఈ మహాసభ ప్రత్యేకంగా అభినందిస్తున్నది.

రైతుల-వ్యవసాయకూలీల బ్రతుకులను బాగుచేయటానికి నిర్దిష్టంగా ప్రయత్నాలు చేస్తున్న ఇప్పటికే ఎన్నో వెసులు బాటులు కల్పించిన పశ్చిమ బెంగాల్, త్రిపుర వామపక్ష ప్రభుత్వాలకు ఈ మహాసభ హార్దిక ధన్యవాదాలు తెలుపుతున్నది. కాంగ్రెస్ పాలనలో పోగొట్టుకున్న తమ సౌకర్యాలను కేరళ రైతాంగం ఎల్ డి ఎఫ్ విజయంతో తిరిగి పొందగలుగుతారు అని ఈ సభ విశ్వసిస్తున్నది.

రైతుల-వ్యవసాయ కూలీల పోరాటాలకు సౌహార్ద్ర కార్యక్రమాలు నడిపిన తమిళనాడు-కర్ణాటక రాష్ట్ర సిఐటియు కమిటీలను ఈ మహాసభ ప్రత్యేకంగా అభినందిస్తున్నది. కాని ఇవన్నీ నామ మాత్రంగానే ఉంటున్నవి. మొత్తం భారత కార్మిక ఉద్యమం రైతాంగం నుండి విడివిడి ఉంది. అందుచేత అన్ని రాష్ట్రసిఐటియు కమిటీలు చొరవను చూపి రైతాంగంతో - వ్యవసాయ కార్మికులతో సంధానమయ్యి వాళ్ళ పోరాటాలకు నాయకత్వం వహించే కార్యక్రమాలు తీసుకోవాలని ఈమహాసభ ఆదేశిస్తున్నది.

కరువు-కాటకాలు

దేశాన్ని పట్టి పీడిస్తున్న కరువురక్కసి విలయతాండవాన్ని చూసి సి. ఐ. టి. యు. 6వ మహాసభ ఆందోళన పడుతున్నది. మొత్తం 13 రాష్ట్రాలు 2 కేంద్రపాలిత ప్రాంతాలు మరెన్నో గ్రామీణ పట్టణ ప్రాంతాలు కరువు దెబ్బకు గురైనాయి. చేతికి రావాల్సిన పంట దక్కకుండా నాశనమయ్యింది. ముఖ్యంగా ఇది గ్రామీణ జనాన్ని బాధపెడుతుంది. ఒరిస్సాలో ఆకలి చావుల వార్తలు - మహారాష్ట్రలో ఆత్మహత్యలు ఆకలికి తాళలేక పిల్లల్ని అమ్ముకుంటున్న తల్లుల గాధలు రోజూ విని విస్తున్నాయి. ఎన్నో ప్రాంతాల్లో బీటలు వారిన భూమి ఇక కొన్నేళ్ళవరకు వ్యవసాయాన్నే అసాధ్యం చేసింది. గొడ్డూగోదా అమ్ముకుని పొట్టకూటికోసం పట్టణప్రాంతాలకు తరలివెళుతున్నారు గ్రామీణజనం. మద్రాసు, హైదరాబాదు, బొంబాయివంటి నగరాల్లో త్రాగడానికి నీరులేని పరిస్థితి ఏర్పడింది. ఇక గ్రామాల్లో ఒక బిందెడు నీళ్ళకోసం 5,6 మైళ్ళు పోవాల్సిన దయనీయ స్థితి.

ఈ పరిస్థితిని ఎదుర్కోవటానికి ప్రభుత్వం యుద్ధప్రాతిపదికమీదకదలాలి. కాని దేశంలో అసలు కరువేలేదు అంతా సుభిక్షంగా ఉందన్నంత ధీమాగా ఉన్న ప్రభుత్వం యొక్క వైఖరిని ఈ మహాసభ తీవ్రంగా ఖండిస్తున్నది. ఓ వేపున ధాన్యపు నిధులుఉన్నాయనిచెబుతూనేవాటిని సరఫరా చేయటానికి కదిలిరావటంలేదు ప్రభుత్వం. మహారాష్ట్ర ప్రభుత్వం ఈ కరువు పరిస్థితిని ఎదుర్కోవటానికి కనీస కేంద్ర ఆర్థిక సాయం 494 కోట్లు కావాలని కోరితే కేంద్రం ఇచ్చింది. 36.27 కోట్లు మాత్రమే ఈ విధంగా కరువునివారణా సహాయాన్ని అపహాస్యం చేస్తున్నది కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదలకోసం ఎన్నెన్నో పథకాలు చేబడుతున్నామని కేంద్ర ప్రభుత్వం చెప్పే ప్రకటనలు అంతా బూటకం. రైతాంగం-వ్యవసాయ కార్మికులు రోజురోజుకూ భూస్వాములమీద, పెద్ద వ్యాపారులమీద, మధ్య దళారీలమీద ఆధారపడి బ్రతకాల్సిన దుస్థితికి నెట్టబడుతున్నారు.

నీరూ-గాలీకూడా తమ స్వంతం చేసుకోగలిగే ధనస్వాముల దేశమిది. ఇన్నాళ్ళ మహారాష్ట్రలో నీటి వనరులను గుత్తకు తీసుకున్నారు, చెరకు పండించే ధనిక రైతులు. దాంతో భూమి గర్భంలోని నీటి

సి.ఐ.టి.యు ఆరవ మహాసభ తీర్మానాలు

స్థాయి పడిపోయి పేద రైతుల భూములు ఎండిపోతున్నాయి.

ఈ దేశంలో కరువు విలయతాండవం ఈనాటిదికాదు. ప్రతీ సంవత్సరం దేశంలోని అత్యధిక భాగంలోని లక్షలాది ప్రజలు ఈకరువుకుబలవుతున్నారు.అయినా కేంద్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినాలేదు. ఈ దేశంలో ఎన్నో జీవనదులున్నాయి. నీటి వనరులు కొల్లలు ఈ వనరులను ప్రజల సౌభాగ్యానికి వాడుకోగలిగే శాస్త్రీయ సాంకేతిక ప్రణాళిక ఈ కేంద్ర ప్రభుత్వం గత నలభై ఏళ్ళుగా చేపట్టలేదు. కాంగ్రెసు (ఐ) పాలిత రాష్ట్రాలు ఈ సమస్యపట్ల కనీస శ్రద్ధ కూడా చూపటం లేదు.

తనకున్న - పరిమిత వనరుల, అధికారాల పరిధిలోనే అయినా కేరళలో వామపక్ష ప్రజాతంత్ర ప్రభుత్వం అధికారానికి రాగానే కరువు సమస్యను మొట్టమొదటిగా భావించి ఎంతోకొంత ప్రజలకు సౌకర్యాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నది. చిన్న కాలవలపై ఆనకట్టకట్టి నీటి వనరులను వాడుకునే ప్రయత్నం చేస్తున్నది. ఇందుకు కేరళ ప్రభుత్వాన్ని ఈ మహాసభ అభినందిస్తున్నది. బెంగాలు, త్రిపుర ప్రభుత్వాలు కూడా తమ పూర్తి శక్తులను కేంద్రీకరించి కరువు సమస్యను ఎదుర్కొంటున్నాయి. అందుకు ఆ ప్రభుత్వాలనుకూడా ఈ మహాసభ అభినందిస్తున్నది. కరువు సమస్యపై ప్రజలను కదిలించటానికి కృషి చేసిన రాష్ట్ర సిఐటియు కమిటీలను ప్రత్యేకంగా ఒరిస్సా, మహారాష్ట్ర కమిటీలను ఈ మహాసభ అభినందిస్తున్నది. అయితే రాష్ట్ర కమిటీలన్నీ కరువు బాధితుల సహాయార్థం కేంద్ర ప్రభుత్వం తగినంత సహాయం చేయాలని డిమాండుతో ప్రజలను కదిలించాలని, ఉద్యమాలను నిర్మించాలని మహాసభ కోరుతున్నది.

లాకౌట్లు, ఖాయిలా పడ్డ పరిశ్రమలు :

వేలాది పరిశ్రమలు ఖాయిలాపడటము-లాకౌట్లకు గురి కావటము తద్వారా వేలాది కార్మికులు తమ ఉద్యోగాలను పోగొట్టుకోవటం జరుగుతున్నది. ఇది చాలా తీవ్రమయిన సమస్యగా ఈ మహాసభ ఆందోళన పడుతున్నది. ఆరవ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఆర్థిక ప్రగతి బాగుందని ప్రభుత్వం చెప్పుకుంటున్న 1984.85 వార్షిక సంవత్సరంలో ఖాయిలా పడ్డ పరిశ్రమల సంఖ్య 1, 19, 606 (డిసెంబరు 1985) చేరింది. ఇందులో 637 పెద్ద పరిశ్రమలు. ఈ అన్ని పరిశ్ర[illegible] మునిగిపోయిన బ్యాంకు రుణాలు సుమారు 4271 కోట్లు. ఈ విధంగా ఖాయిలాపడ్డ సంస్థలలో ప్రభుత్వరంగ సంస్థలుకూడా ఉన్నాయి. సుమారు ఒక లక్ష పరిశ్రమలను తిరిగి తెరిచే వీలే లేదు అని ప్రభుత్వం ప్రకటించింది. అంటే వేలాది కార్మికులు తమ ఉద్యోగాలను పోగొట్టుకుని నిరుద్యోగ సైన్యంలో చేరినట్టే.

గుత్తపెట్టుబడిదారులకు వేపునతమఆస్తులకుఅంచెలంచెలుగా పెంచుకు వటానికి కార్మికుల ఉద్యోగాలుపోయి మరోవైపునబాధలకు గురవటానికి తోడ్పడుతున్న ఈ ప్రభుత్వపు సంఘ వ్యతిరేక జాతి వ్యతిరేక ఆర్థిక విధానాలను ఈ మహాసభ ఖండిస్తున్నది. ప్రభుత్వం యొక్క నూతన ఆర్థిక విధానంవిదేశీ గుత్తపెట్టుబడులనుఆహ్వానిస్తున్నది. దిగుమతులపై ఉన్న ఆంక్షలన్నింటిని సడలించి ప్రైవేటు వ్యక్తులను సంస్థలకు అప్పచెప్పే విధానానికి నాంది పలికింది. దీంతో సహజంగా లాకౌట్లు-పరిశ్రమల ఖాయిలా పెరుగుతున్నది. పరిశ్రమల ఖాయిల సమస్యను పరిష్కరించటానికి ఏర్పాటయిన భారతీయ పారిశ్రామిక పునర్నిర్మాణ(**Industrial Reconstration Bank of India IRBI**) తానే స్వయంగా గుత్త పెట్టుబడిదారులకు తమ డబ్బును మాత్రం దక్కించుకొని పరిశ్రమలను పూర్తిగా పీల్చి పిప్పిచేయటానికి మార్గాలు చెబుతున్నాయి. ఆర్థిక సంస్థలు, బ్యాంకులు ఇందుకు తోడ్పడుతున్నాయి.

ఖాయిలా పడ్డ పరిశ్రమలను తెరిపించాలి. వాటిని జాతీయం చేసి ప్రభుత్వమే కార్మికుల భాగస్వామ్యంతో సరయిన పద్ధతులలో నడపాలని ఈ మహాసభ డిమాండు చేస్తున్నది. పరిశ్రమల ఖాయిలాకు కారణమవుతున్న యాజమాన్యాన్ని గుర్తించి శిక్షించటానికి తగిన చట్టాలు చేయాలి. అన్ని రకాలయిన మూసివేతలనునిషేధించాలని ఈ మహాసభ డిమాండు చేస్తున్నది. లాభసాటి వ్యాపారాల కోసం పెట్టుబడుల తరలింపును నిషేధించాలి.

అయితే రోజురోజుకూ దిగజారుతున్న ప్రభుత్వ విధానాలను దృష్టిలో ఉంచుకొని ఈకోర్కెల సాధన కోసం అన్నిరాష్ట్ర కమిటీలు ఇతర యూనియన్లతో కలిసి పోరాట కార్యాక్రమాలు తీసుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఈ మహాసభ ఆదేశిస్తున్నది. ఎన్‌సిసి ఇందుకు తన ప్రయత్నాలను ద్విగుణీకృతం చేయాలని మహాసభ విజ్ఞప్తి చేస్తున్నది.

విద్యుత్తు రంగంలో పరిస్థితి

చాలినంత విద్యుత్తును ఉత్పత్తి చేయలేని ప్రభుత్వ అశక్తతను ఈ మహాసభతీవ్రంగా ఖండిస్తున్నది. ప్రభుత్వం ఎన్ని ప్రగల్భాలు పలికినా ఇప్పటికీ ఇంకా దేశంలోని 80% గృహాలకు విద్యుత్తు లేదు - ఇంకా రెండు లక్షల గ్రామాలకు విద్యుత్ సరఫరా కాలేదు. పంచవర్ష ప్రణాళికలు గడిచిపోతున్నా అవసరాల మేరకు కాదుగదా కనీసం పెట్టుకున్న లక్ష్యాన్ని [illegible] లేదు. విద్యుదుత్పా[illegible] వనరులు

ప్రభుత్వ ఉద్యోగుల పోరాటాలు

వనరులను కూడా మనదేశం వాడుకోలేక పోతున్నది. అణువిద్యుదుత్పాదనకేంద్రాల్ని స్థాపించటానికి విదేశీ సాంకేతిక విజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవటానికి ప్రభుత్వం పరుగులు పెడుతున్నది. స్వదేశీ శాస్త్ర విజ్ఞానాన్ని పరిశోధనాజ్ఞానాన్ని పణంగా పెడుతున్నది. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకుతోడు ఎలక్ట్రిసిటీ బోర్డు అధికారులు పచ్చి లంచగొండులుగా తయారై మొత్తం విద్యుత్ రంగాన్నే సంక్షోభంలోకి తోస్తున్నారు.

కీలకమయిన ఈ రంగంలో ఉత్పాదనను పెంచటానికి అవసరమయిన సరైన విధానాన్ని ఇంతవరకు ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. ఈమధ్యన తన అశక్తతను కప్పిపుచ్చుకోవటానికి మొత్తం రంగాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పే మంతనాలు సాగిస్తున్నది. ప్రభుత్వం యొక్క ఈనిర్లక్ష్య నిరంకుశ వైఖరిని ఈ మహాసభ నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నది. లోపాలు ఎక్కడ ఉన్నాయోగుర్తించి వాటిని సరి చేయటానికి యాజమాన్యం కలిసివస్తే కార్మికులు, కార్మిక సంఘాలు సహకరిస్తాం అని బాధ్యతతో చెబుతుంటే ఆ సలహాలను పెడచెవిని పెట్టి యాజమాన్యం, కార్మిక సంఘాల నాయకులమీద వారి ఇతర న్యాయమయిన కోరికలమీద దాడి చేస్తున్నది.

ప్రభుత్వం తన విద్యుత్ పాలసీని మార్చుకొని స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశ స్వావలంబనను దృఢతరం చేయాలని తద్వారా వచ్చే పదేళ్ళలో సరిపడ విద్యుత్‌ను ఉత్పత్తి చేయగల శక్తిని పొందాలని ఈ మహాసభ కోరుతున్నది. రాష్ట్రాలతో సంప్రదించి జాతీయ గ్రిడ్‌ను ఏర్పాటు చేయాలి. అన్ని నిర్ణయాధికార బోర్డుల్లో కార్మికులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ఈ మహాసభ డిమాండు చేస్తున్నది విద్యుత్ రంగంలో కార్మికులకు జాతీయ వేతన విధానాన్ని ప్రవేశపెట్టటానికి జాతీయ స్థాయిలో ఒక త్రైపాక్షిక సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఈ మహాసభ డిమాండ్ చేస్తున్నది. విద్యుత్ రంగంలో దేశవ్యాప్తంగా కార్మికులకు తమ కోర్కెల సాధనకు అయుత్తం చేస్తున్న 'భారత విద్యుత్ ఉద్యోగుల సమాఖ్య'ను ఈ మహాసభ అభినందిస్తున్నది. విద్యుత్ రంగంలో కార్మికులు ఐక్య పోరాటాలు చేయటానికి ఉద్యుక్తులు కావాలని ఈ మహాసభ అన్ని కార్మిక సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నది.

కేంద్రప్రభుత్వ ఉద్యోగుల పోరాటాలు

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మీద పని భారాన్ని పెంచి ఉద్యోగావకాశాలను కుదించివేస్తున్న నూతన కంప్యూటరు విధానాన్ని ఈమహాసభ తిరస్కరిస్తున్నది. ప్రభుత్వ సర్వీసులను కూడా ప్రైవేట్ వ్యక్తుల కప్పచెప్పి వ్యాపారసంస్థలుగా నడపటంతో రేట్లు పెరిగి ప్రజలపై భారం పెరుగుతున్నది. నిరుద్యోగ సమస్య నానాటికీ పెరుగుతుంటే ఉన్న ఖాళీలను భర్తీ చేయటంలేదు ప్రభుత్వం. వారానికి ఐదు రోజుల [illegible] ప్రభుత్వం ఆఫీసు పనిగంటలు పెంచి ఉద్యోగుల పని భారాన్ని పెంచింది.

ప్రభుత్వ రంగ సంస్థలతో సమాన వేతనాలు అన్న కేంద్రప్రభుత్వ ఉద్యోగుల డిమాండును నాల్గవ వేతన కమీషను తిరస్కరించింది. కాగా పై, క్రింది స్థాయీ ఉద్యోగులమధ్య వ్యత్యాసాన్ని పెంచింది. సవరించబడ్డ డి.ఏ ఫార్ములా ఇంకా వేతనాలను తగ్గించి వేస్తుంది. ఐక్యంగా ఎదుర్కొలేని కేంద్ర ప్రభుత్వ రంగంలోని సంఘాల బలహీనతవల్ల ప్రభుత్వం తన నిరంకుశ విధానాన్ని కొనసాగిస్తున్నది.

కేంద్ర ప్రభుత్వ రంగంలోని యూనియన్లు రాష్ట్రాల ఉద్యోగుల సంఘాలతో, ప్రభుత్వరంగ సంస్థల యూనియన్లతో కలసి ఐక్యంగా 'అవసరాల ప్రాతిపదికగా వేతనాల' కోసం పోరాడాలని విజ్ఞప్తి చేస్తున్నది. 'పనిగంటల తగ్గింపు' 'పని భారం పెంపు'కు నిరసనగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పోరాటాలకు సిఐటియు పూర్తి మద్దత్తు నిస్తుందని ఈ మహాసభ హామీ ఇస్తున్నది.

రైల్వేకార్మికుల పోరాటాలు:

ప్రభుత్వరంగ సంస్థలతో సమాన వేతనాలను రైల్వే కార్మికులకు తిరస్కరించిన నాల్గవ పే కమిషను విధానాన్ని ఈ మహాసభ ఖండిస్తున్నది. అభివృద్ధిచెందిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్వయించి రైల్వేలలో ఉత్పాదకతను పెంచటానికి రైల్వే కార్మికులు అధికంగా శ్రమిస్తున్నారు. అయితే నాల్గవ పే కమిషను మాత్రంధరల పెరుగుదల కనుగుణంగా కూడా వాళ్ళ జీతాలను పెంచలేదు. నాల్గవ పే కమిషను సిఫారసు చేసిన కరవుభత్య విధానం ఇంకా వేతనాలను క్రుంగదీస్తుంది. నాల్గవ పే కమిషను కొత్త సిఫారసులు రైల్వే కార్మికులలోని వేతనాల అసమానతలను ఇంకా పెంచి కార్మికులలో ఆందోళనను సృష్టించాయి. రైల్వేలలోని అన్ని సంఘాలు ఈ వేతన కమిషను సిఫారసులను ఎక్కువభాగం తిరస్కరించినా అన్ని సంఘాలు ఒక్కటై ఐక్యంగా ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధా[illegible]యి. ఈ దురదృష్టపు పరిస్థితి మారాలి.

రైల్వే కార్మికులను విభజించే ప్రభుత్వపు విధానాన్ని ఈ మహాసభ ఖండిస్తున్నది. కనీసం ధర్నాలు, బహిరంగ సభల్లో పాల్గొనే రైల్వే కార్మికులమీద నిర్బంధ విధానాన్ని సాగించి కార్మికుల్లో భయోత్పాతాన్ని సృష్టించి చైతన్యవంతమయిన ఉద్యమం పెరగకుండా చూస్తున్నది ప్రభుత్వం. కార్మిక ఉద్యమాలను అణచి వేయాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను కూడా అమలు చేయటంలేదు. శ్రీ, మోతరాంపటేల్‌ను, శ్రీ సత్యవీర్ సింఘ్‌ను ఉద్యోగాల్లో తిరిగి నియమించాలని లేదా పూర్తిస్థాయి విచారణను ప్రవేశ పెట్టాలని సుప్రీంకోర్టు 1985 లో తీర్పునిస్తే ఇప్పటి వరకు అమలు కాలేదు. ప్రభుత్వం కాని తన అణచివేత విధానాన్ని మార్చుకోక పోతే, పారిశ్రామిక సంబంధాలు పూర్తిగా చెడిపోయి ఒకనాటికి రైల్వేలలో పని స్తంభించి పోతుంది అని ఈ మహాసభ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నది.

ప్రపంచ బ్యాంకు ఒత్తిళ్ళకు లొంగి పెద్దఎత్తున కంప్యూటర్లను దిగుమతిచేసుకొని స్వదేశీ సాంకేతిక అభివృద్దిని కించ

శ్రామిక మహిళల స్థితి గతులు

పరిచే రైల్వే అధికారులను ఈ మహాసభ ఖండిస్తున్నది. రైల్వేలలో పనులను ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పే విధానం పెద్ద ఎత్తున సాగుతున్నది. తద్వారా ఉద్యోగావకాశాలు సన్నగిల్లుతున్నాయి. 14 సంవత్సరాల క్రితం లోకో కార్మికులతో జరిగిన 10 గంటలపని ఒప్పందం ఇంత వరకు అమలు జరగలేదు.

ఎన్నో శిక్షలననుభవిస్తూనే రైల్వేలలో లోకో కార్మికులు తమ పనిగంటల తగ్గింపుకై పోరాడుతున్నారు వారందరికీ ఈ మహాసభ అభినందనలు చెబుతున్నది.

1987 ఏప్రిల్‌లో ఢిల్లీలో ప్రదర్శన చేసిన రైల్వేకార్మిక సంఘాలన్నీ ఐక్యంగా తమ పోరాటాలను న్యాయమయిన కోర్కెల సాధనకు ఉధృతం చేయాలని ఈ మహాసభ కోరుతున్నది. సి.ఐ.టి.యు రైల్వే కార్మికుల అన్ని పోరాటాలను సమర్థిస్తున్నది.

శ్రామిక మహిళలు

మహిళలపట్ల విచక్షణను రూపుమాపటానికి, ... సౌకర్యాలు పెంచటానికి ప్రభుత్వం ఏమాత్రం చిత్తశుద్ధితో ప్రయత్నించలేదు. ఈ మహాసభ ప్రభుత్వ లోపాన్ని నిరసిస్తున్నది.

ఆర్థిక పరిస్థితులలో దిగజారుడు సహజంగానే మహిళలు కూడా ఎక్కువగా ఉద్యోగాల కోసం ప్రయత్నించే పరిస్థితులను సృష్టిస్తున్నది. 1980లో నమోదయిన సంఖ్య 23.45 లక్షలు. ఆ సంఖ్య 1986 కల్లా 50.98 లక్షలను చేరింది. కాని మహిళల కోసం ఉద్యోగాల కల్పన ఏ మాత్రం పెరగలేదు. 80-81 లో ఉన్న 12% 85 నాటికి కూడా నిశ్చలంగా ఉన్నది. అసలే నిరుద్యోగం దానికి తోడు ఏ రిట్రెంచ్‌మెంట్ కయినా మొట్టమొదట బలయ్యేది మహిళలే. కంప్యూటర్లవల్ల ఉద్యోగాలు కోల్పోవలసి వచ్చేది మహిళలే. సమాన వేతనాల చట్టం వున్నా అమలు జరుగటలేదు. మహిళల పట్ల వివక్షత కొనసాగుతూనే ఉన్నది. స్త్రీల ప్రత్యేక సమస్యలను పరిష్కరించే ప్రయత్నాలసలు లేవు. జనాభాను అరికట్టే పద్ధతి పేరుతో స్త్రీలకున్న ప్రత్యేక ప్రసూతి సౌకర్యాలను తీసివేశారు.

సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు సాగిస్తున్న శ్రామిక మహిళలను ఈ మహాసభ అభినందిస్తున్నది. కార్మిక వర్గంలోని అత్యధిక భాగం శ్రామికమహిళలే. అతిగా దోపిడికి గురవుతున్నది కూడా శ్రామిక మహిళలే. అన్ని అనుబంధ సంఘాలు ఈవాస్తవాల్ని గురించి శ్రామిక మహిళల్ని అశ్రద్ధ చేయకుండా సంఘటిత పరచటానికి కార్యక్రమాలు గైకొనాలని ఈ మహాసభ ఆదేశిస్తున్నది. ఇప్పటికీ ఇంకా చాలా రాష్ట్రాల్లో మహిళా సమన్వయ కమిటీలు ఏర్పడలేదు. ఏర్పడ్డచోట సరిగ్గా పనిచేయటం లేదు. అన్ని రాష్ట్ర కమిటీలు వెంటనే కమిటీల ఏర్పాటుకు పూనుకోవాలని మహిళల్ని అన్నిస్థాయిల్లో కార్మిక సంఘాల్లో ఉత్సాహంగా పాల్గొనేట్టు చేయాలని ఈ మహాసభ ఆదేశిస్తున్నది.

జనప-చక్కెర-నూలు పరిశ్రమలను జాతీయం-చేయాలి :

జనుము-చక్కెర-నూలు పరిశ్రమల్లో ఏర్పడ్డ సంక్షోభంపట్ల ఈ మహాసభ ఆందోళన వెలిబుచ్చుతున్నది. ఈ పరిశ్రమలను వెంటనే పూర్తిగా జాతీయం చేయాలని మహాసభ డిమాండు చేస్తున్నది.

జూట్ పరిశ్రమల్లో గుత్తాధిపతులు వందలకోట్ల రూపాయలను సంపాదించారు. ఇటు కార్మికులను అటు జనుమును పండించే రైతులను దోపిడీచేసి తమ ఆస్తులను పెంచుకుంటున్నారు. సింథటిక్ సంచుల ఉత్పత్తి విధానంవల్లజనపసంచుల తయారీ 50%నికి పడిపోయింది. జూట్ పరిశ్రమను ఆధునీకరించటానికి కేంద్ర ప్రభుత్వం 250 కోట్ల రూపాయలు కేటాయించింది. దాంతో పరిశ్రమలోని వేలాది ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోయే పరిస్థితి ఏర్పడింది.

మూత పడుతున్న నూలు పరిశ్రమ ఇప్పటికే ఒక లక్ష కార్మికులను ఉద్యోగాల నుండి తొలగించింది. 'నూతన జౌళి విధానం' ఈ పరిశ్రమలోని సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేయబోతున్నది. ఆధునీకీకరణ పెద్ద నూలు మిల్లులను, చేతి మగ్గాలను కూడా దెబ్బకొడుతున్నది. కొత్తగా సింథటిక్ గుడ్డను తయారుచేసే విధానం నూలు ఉత్పత్తిని పూర్తిగా దిగజార్చుతుంది.

చక్కెర పరిశ్రమలో మూతపడుతున్న మిల్లులు వేలాది కార్మికులను ఉద్యోగాల నుండి తొలగించివేసింది. చెరకు ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధరలు లేనందున వాళ్ళంతా దివాళా తీశారు. ఈ పరిస్థితులలో 'నూతన పంచదార విధానం' ద్వారా ప్రభుత్వం కోట్లాది రూపాయలను చక్కెర పరిశ్రమాధిపతులకు దోచిపెట్టింది. చక్కెర పరిశ్రమాధిపతుల ఒత్తిళ్ళకు లొంగిన కేంద్రప్రభుత్వం పరిశ్రమలోని కార్మికుల నెత్తిన 'వేజ్ బోర్డును' రుద్దింది. వేజ్ బోర్డులో పెద్దపీట కలిగిన పరిశ్రమాధిపతులు కార్మికుల వేతనాలు పెరగకుండా చూస్తున్నారు.

ఈ తీవ్ర పరిస్థితుల దృష్ట్యా అన్ని రాష్ట్ర సి. ఐ. టి. యు. కమిటీలు చక్కెర పరిశ్రమలో పోరాటాలు ఉధృతం చేసి పరిశ్రమను జాతీయం చేసి కార్మికుల భాగస్వామ్యంతో నడిపించటానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఈమహాసభ ఆదేశిస్తున్నది.

* * *

1983లో జరిగిన గత మహాసభ నుండి గడచిన కాలంలో రోజురోజుకూ పెరుగుతున్న ప్రపంచ వ్యాప్తంగా అణు యుద్ధ ప్రమాదాన్ని గురించి 6వ సిఐటియు మహాసభ తన ఆందోళనను తెలియపరుస్తున్నది. సోవియట్ యూనియను శాంతి ప్రతిపాదనలు ఎన్నో చేస్తున్నప్పటికీ, ప్రపంచప్రజల ఆశలకు వ్యతిరేకంగా అమెరికా తన 'నక్షత్ర యుద్ధ' పథకాల ద్వారా యుద్ధ ప్రమాదాన్ని రెచ్చకొడుతున్నది. అందుకు పూర్తి బాధ్యత అమెరికాదే. సోవియటు రష్యా చేస్తున్న శాంతి ప్రయత్నాలపట్ల ఈ మహాసభ తన ఆనందాన్ని తెలియపరుస్తున్నది. నిజంగా ఈ ప్రతిపాదనలపట్ల అమెరికా సరిగ్గా స్పందించి ఉంటే ప్రపంచంలో పేరుకుపోతున్న అణు ఆయుధాలను

యుద్ధ ప్రమాదం - శాంతి ఉద్యమం

నిర్మూలించటం సాధ్యమై ఉండేది. కాని అమెరికా సామ్రాజ్యవాదుల వ్యతిరేకత దాని అసలు రంగును ప్రపంచ ప్రజల ముందు బయట పెట్టింది. ప్రపంచ ఆధిపత్యం కోసం అమెరికా సామ్రాజ్యవాదుల అత్యాశ, దేశదేశాల్లో యుద్ధాన్ని ఎగదోసి తన పారిశ్రామిక-మిలటరీ బలాన్ని పెంచుకొనే దుర్బుద్ధి బయట పడ్డది.

మధ్యశ్రేణి మిస్సైల్స్‌ను యూరపులో తొలగించాలని, అందు కోసం ఫిబ్రవరి 28, 1987న సోవియట్ ప్రతిపాదించిన పథకాలను ఈమహాసభ తన పూర్తి మద్దతును ప్రకటిస్తున్నది. అమెరికా సహకరించి ఈపథకాలు అమలు జరిగితే యూరపులోనే కాక ఆసియా రంగంలో కుడా మధ్యశ్రేణి మిస్సైల్స్‌ను పూర్తిగా తొలగించటానికి అవకాశా లేర్పడతాయి, తద్వారా యూరోపు, ఆసియా ప్రజలకు శాంతిపట్ల నమ్మకం ఏర్పడుతుంది. కాని 'నక్షత్ర యుద్ధ' పిపాసి రీగన్ ఇందుకు సమ్మతించటం లేదు అన్న వాస్తవాన్ని ఈ మహాసభ బాధతో గుర్తిస్తున్నది.

'ప్రపంచశాంతి ఉద్యమం' యొక్క బలం ఒక్కోనాటికి పెరుగుతున్నది. ఇది ఈ మహాసభకు ఎంతో తృప్తినిస్తున్నది. యుద్ధం ఎంత వినాశనకరమో, అణుయుద్ధ ప్రమాదం యొక్క ఫలితాలు ఎలా ఉంటాయో, ఆయుధ సామగ్రి కోసం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఖర్చుతో నిరుద్యోగ సమస్యను, ఆర్థిక సంక్షోభాన్ని ఏ విధంగా నిర్మూలించవచ్చో తెలుస్తున్న కొద్దీ ప్రపంచ మానవాళి చైతన్యవంతమై ముఖ్యంగా కార్మికవర్గం 'యుద్ధం వద్దు' అని నినదిస్తూ శాంతికోసం జరిగే పోరాటంలో క్రియాశీలకంగా పాల్గొంటున్నది. ఇందుకు 'శాంతి కౌన్సిల్' చేస్తున్న ప్రచార యుద్ధాన్ని మనం అభినందించాలి. సోవియటు రష్యా చేస్తున్న ప్రతిపాదనలు ఈ శాంతి పోరాటానికి కేంద్రంగా ఉంటున్నాయి.

భారతదేశంలో 'శాంతి ఉద్యమం' యొక్క బలహీనతను సిఐటియు 6వ మహాసభ గమనించి ఆందోళన పడుతున్నది. భారతదేశంలోని ప్రజా బాహుళ్యం ముఖ్యంగా కార్మికవర్గం యుద్ధ ప్రమాదం పట్ల, అమెరికా సామ్రాజ్యవాదుల కుట్రల పట్ల ఏ మాత్రం జాగరూకతతో లేరు. కార్మికవర్గాన్ని యుద్ధప్రమాదంపట్ల, అప్రమత్తం చేస్తున్నందుకు సిఐటియు అనుబంధ సంఘాలను ఈ మహాసభ అభినందిస్తూనే ఆ ప్రయత్నాలను ద్విగుణీకృతం చేయాలని పిలుపిస్తున్నది. భారతదేశంలో ఒక బృహత్తర శాంతి ఉద్యమాన్ని నిర్మించటానికి సిఐటియు అనుబంధ సంఘాలన్ని తమ కృషిని సమన్వయించుకోవాలని తద్వారా ప్రపంచ ప్రజలపట్ల తన వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని ఈ 6వ మహాసభ పిలుపిస్తున్నది.

ఇరాన్ – ఇరాక్ యుద్ధం

ఇప్పటికే ఐదు సంవత్సరాలుగా సాగుతున్న ఇరాన్-ఇరాక్ మధ్య యుద్ధంపట్ల ఈ 6వ మహాసభ తన ఆందోళనను తెలుపుతున్నది. ఈ యుద్ధం ఇప్పటికే ఈ రెండు దేశాల ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ఎంతో నష్టం కలుగజేసింది. ఈ యుద్ధం వల్ల లాభం ఏదన్నా ఉంటే అది అమెరికా సామ్రాజ్యవాదులకు మరియు జియోనిస్టులకు (Zionists) మాత్రమే. ప్రపంచ శాంతి కోసం పోరాటంలో ప్రపంచ ప్రజలందరి ఐక్యత నేటి ఆవశ్యకత.

మధ్యప్రాంతంలో అమెరికా యుద్ధ నౌకలు ఇప్పటికే తిష్టవేసుకున్నాయి. ప్రపంచాధిపత్యంకోసం జరిగే సామ్రాజ్యవాదుల పోటీలో అతికీలకమయినది. ఈ పట్టును కొనసాగించుటయే ఇరాన్-ఇరాక్ యుద్ధంనుండి అమెరికాపొందే ప్రయోజనం. ప్రపంచశాంతికి ఇది పెద్ద దెబ్బ.

ఈ యుద్ధానికి వ్యతిరేకంగా ఆదేశాల ప్రజలు, కార్మికులు, కార్మిక సంఘాలు ఇతర ప్రజాతంత్ర శక్తులు సాగిస్తున్న పోరాటానికి ఈ మహాసభ తన సహకారాన్ని తెలుపుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా శాంతి కాముకులను ఈ యుద్ధాన్ని నివారించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగించమని ఈ మహాసభ ప్రార్థిస్తున్నది.

నికరాగువా:-

నికరాగువాసార్వభౌమత్వాన్ని కబళించటానికి అమెరికా సామ్రాజ్యవాదులు చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆదేశ ప్రజలకు, అక్కడి సాండినిస్టా ప్రభుత్వానికి ఈ 6వ సి.ఐ.టి.యు మహాసభ తన పూర్తి మదత్తును తెలుపుతున్నది. 'కాంటడోరా' శాంతి సంభాషణలను వమ్ముచేయటానికి, నికరాగువాలో విప్లవ ప్రతీఘాతక ముఠాలు 'కాంట్రాస్' కు సహాయంచేస్తూ సాండినిస్టా ప్రభుత్వానికి వ్యతిరేకంగా అమెరికా చేస్తున్న అన్ని చట్ట విరుద్ధమయిన దుర్మార్గపు కుతంత్రాలను ఈ మహాసభ ఖండిస్తున్నది. 'కాంట్రాస్'ను 'సాండినిస్టా' ప్రభుత్వానికి వ్యతిరేకంగా పురికొల్పటమే కాకుండా సముద్రం మీద కట్టడులనుచేసి నికరాగువా ఆర్థిక రంగ పునర్నిర్మాణం జరుగకుండా అడ్డుపడుతున్నది అమెరికా. అంతర్జాతీయ చట్టాలోని న్యాయం ప్రకారం ఇప్పటికే జరిగిన నష్టానికి అమెరికా ఫీజు చెల్లించాలని ఈ మహాసభ డిమాండు చేస్తున్నది. అమెరికా నికరాగువారు వ్యతిరేకంగా సాగిస్తున్న పై సాచిక మిలిటరీ దాడులను నిలిపివేయాలని ఈ మహాసభ డిమాండు చేస్తున్నది.

'నికరాగువా సహాయనిధి'కి తమ వంతు విరాళాలిచ్చి తోడ్పడిన అన్ని అనుబంధ సంఘాలను ఈ మహాసభ అభినందిస్తూనే, ఇంకా ఆ ప్రయత్నాలు కొనసాగించమని పిలుపినిస్తున్నది.

ఆఫ్ఘనిస్తాన్ :

ఆఫ్ఘనిస్తాన్‌లోని విప్లవ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి అక్కడి విప్లవ ప్రతీఘాత శక్తులకు నేరుగా, బాహాటంగా సహాయం చేస్తున్న అమెరికా దుశ్చర్యలను ఈమహాసభ ఖండిస్తున్నది. ఈ ప్రయత్నాల్లో అమెరికా కొమ్ముకాస్తున్న పాకిస్తాన్ మిలటరీ నియంతను కూడా ఈ మహాసభ హెచ్చరిస్తున్నది.

ఎన్నో విపత్కర పరిస్థితుల నడుమ ఆ దేశ ప్రజలకు సుఖ సంతోషాలందివ్వటానికి కృషిచేస్తున్న ఆఫ్ఘనిస్తాన్ విప్లవ

జాత్యహంకార వ్యతిరేక పోరాటాలు

ప్రభుత్వానికి, కార్మికులకు ఈ మహాసభ తన శుభాభినందనలను అందచేస్తున్నది. అన్ని రంగాల్లో అభివృద్ధితోబాటు ఒక ప్రజాతంత్ర వ్యవస్థను నిర్మించటానికి బృహత్తర కృషి జరుగుతున్నది. కార్మికుల కర్షకుల జీవన ప్రమాణాన్ని పెంచే ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. విభిన్న జాతులకు, భిన్నమతాల ప్రజలకు సమాన హక్కులు అవకాశాలు కల్పించబడ్డాయి. దేశ అభివృద్ధిలో తమవంతు పాత్రను నిర్వర్తించమని వారందరినీ కోరడమయినది.

అమెరికా సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా అఫ్ఘనిస్తాన్ విప్లవ ప్రభుత్వం, ప్రజలు కార్మికులు సాగిస్తున్న పోరాటానికి ఈ మహాసభ తన పూర్తి సహకారాన్ని తెలియపరుస్తున్నది. రక్త తర్పణను, బలులను నిలిపివేయటానికి అఫ్ఘన్ ప్రభుత్వం ప్రకటించిన జాతీయ విధానాన్ని ఈ మహాసభ పూర్తిగా సమర్థిస్తున్నది.

అమెరికా సామ్రాజ్యవాద కుట్ర కుహకాలనుండి, ప్రపంచశాంతి, సౌభ్రాతృత్వ రక్షణకోసం, సిఐటియు మరియు అఫ్ఘనిస్తాన్ కార్మిక సంఘాల కేంద్రం మధ్య జరిగిన ఉమ్మడి ఒడంబడికకు ఈ మహాసభ పూర్తిగా ఆమోదిస్తున్నది. మైత్రిని ముందుకు తీసుకు వెళ్తాం అని ఈ మహాసభ ప్రతినబూనుతున్నది.

*   *   *

'ప్రిటోరియా' ప్రభుత్వపు జాత్యహంకార విధానాన్ని ఈ మహాసభ నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నది. దక్షిణాఫ్రికాలో నమీబియాలో అది సాగిస్తున్న క్రూరనిర్బంధం, స్వాతంత్ర్యపోరాట వీరులను హత్యచేయటం నిరాటకంగా కొనసాగిస్తున్నది. నిరంకుశ తెల్లదొరలు పిల్లలు, వృద్ధులన్న విచక్షణ కూడా లేకుండా హత్యలుగావిస్తున్నారు. ఇటు అమెరికా అటు బ్రిటన్ సామ్రాజ్యవాదాలు ఈ జాత్యహంకార ప్రభుత్వానికిస్తున్న మద్దతు ఈ ప్రభుత్వానికి మరింత బలాన్నిస్తూన్నాయి. యునైటెడ్ నేషన్సులో ఈ దుష్ట ప్రభుత్వానికి వ్యతిరేకంగా వచ్చిన తీర్మానాన్ని 'వీటో' చేసి నిలవరించాయి అమెరికా, బ్రిటన్. తమ సామ్రాజ్యవాద ప్రయోజనాలకోసం వలస దోపిడీని నిరాటంకంగా సాగించుటకు బాహాటంగా ఈ దుర్మార్గపు ప్రభుత్వాన్ని నిలబెట్టుటకు ప్రయత్నిస్తున్న అమెరికా బ్రిటన్‌లను ఈ మహాసభ ఖండిస్తున్నది.

ఆఫ్రికా జాతీయ కాంగ్రెస్ నాయకత్వాన దక్షిణాఫ్రికాలో స్వాపో (SWAPO) నాయకత్వాన నమీబియాలో అక్కడి దేశ ప్రజలు, కార్మికులు జాత్యహంకార ప్రభుత్వాన్ని కూలదోయటానికి, సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా సాగిస్తున్న సమరానికి ఈ మహాసభ తన పూర్తి మద్దతును తెలుపుతున్నది. నెల్సన్ మండేలాతో బాటుగా రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయాలని ఈ మహాసభ డిమాండు చేస్తున్నది. ఆర్థిక ఆంక్షలను విధించాలని డిమాండ్ చేస్తున్నది.

అన్నిరకాలయిన నిషేధాలను, నిబంధనలనుధిక్కరించి, అత్యవసరపరిస్థితి క్రింద తెల్లదొరల దోపిడీ ప్రభుత్వం సాగిస్తున్న క్రూర నిర్బంధ విధానాన్ని ఎదుర్కొని దక్షిణాఫ్రికాలో స్వాతంత్ర పోరాటాన్ని ద్విగ్విజయంగా నడుపుతున్న ఆఫ్రికా జాతీయ కాంగ్రెసుకు ఈ మహాసభ విప్లవాభి వందనాలు తెలుపుతున్నది. 75వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న ఈ సందర్భంలో కాంగ్రెస్సును ఈ మహాసభ అభినందిస్తున్నది.

జాత్యహంకార ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న అక్కడి కార్మికుల ఐక్యఉద్యమాన్ని ఈ మహాసభ శ్లాఘిస్తున్నది. పోరాటంలో పుట్టిన (COSATU) దక్షిణాఫ్రికా కార్మికసంఘాల కాంగ్రెస్సును నలుపు, తెలుపు భేదం లేకుండా కార్మికులను ఐక్యపరచటంలో అది చేసిన కృషిని ఈ మహాసభ అభినందిస్తున్నది.

భారతదేశంలోని అన్ని కేంద్ర కార్మిక సంఘాల నాయకత్వాన, జాత్యహంకార ప్రభుత్వానికి నిరసనగా అక్కడి ప్రజల పోరాటానికి మద్దతుగా ఏర్పడ్డ 'భారత కార్మిక సంఘ కమిటీ'ని ఈ మహాసభ సంతోషంగా ఆహ్వానిస్తున్నది. ఒక కోటి రూపాయల విరాళాన్ని సేకరిస్తామన్న బొగ్గు గని కార్మికులను ఈ మహాసభ అభినందిస్తున్నది? ఈ కమిటీ ఇచ్చిన అన్ని పిలుపులను దిగ్విజయం చేయాలని తన అనుబంధ సంఘాలను ఈ మహాసభ ఆదేశిస్తున్నది.

ఇరుగు పొరుగు దేశాలతో సంబంధాలు

భారతదేశానికి - దాని పొరుగు దేశాలయిన శ్రీలంక, పాకిస్తాన్‌కు మధ్య రోజు రోజుకూ క్షీణిస్తున్న స్నేహ సంబంధాలను ఈ మహాసభ గమనించి ఆందోళన పడుతున్నది. ఈ ఆసియా ఉపఖండంలోని ఈ దేశాల సంబంధాలు ఇంకా చెడగొట్టడానికి తన శాయిశక్తులా ప్రయత్నిస్తున్నది అమెరికా సామ్రాజ్యవాదం. ఏ అవకాశమైనా తనుపయోగించుకొని ఈ దేశాల మీద తన అధికారాన్ని నిలుపుకోవాలని ప్రయత్నిస్తున్నది అమెరికా. అందుకు వ్యతిరేకంగా ఈ మూడు దేశాల ప్రజానీకం కడు జాగరుకులై ఉండాలని ఈ మహాసభ హెచ్చరిస్తున్నది. మూడుదేశాల ప్రజానీకం ఉమ్మడిగా అమెరికా సామ్రాజ్యవాద పన్నాగాలను తిప్పికొట్టాలని తద్వారా తమ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కాపాడుకోవాలని ఈ మహాసభ విజ్ఞప్తి చేస్తున్నది.

పాకిస్తాన్‌లో మిలటరీ ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి అమెరికా అత్యంత అధునాతనమయిన యుద్ధ సామగ్రిని సరఫరా చేస్తున్నది. అది భారతదేశ రక్షణకు ప్రమాదాన్ని సూచిస్తున్నది. అమెరికన్ సామ్రాజ్యవాదులదన్నుతో పాకిస్తాన్ మిలటరీ నేతలు పంజాబ్‌లో ఖలిస్తాన్ విచ్ఛిన్నకారులకు కొమ్ము కాస్తున్నారు. భారతదేశ విచ్ఛిన్నతకు దారితీస్తున్నాయి ఈ ఉద్యమాలు. ఈ రెండు దేశాలమధ్య బెడిసిన సంబంధాలు, పెరుగుతున్న పోటీ యుద్ధం అనివార్యమా అన్న అనుమానాన్ని కలిగిస్తున్నాయి. ఈ వాతావరణం సహజంగా అమెరికాకు లాభం. పోయిన 'రిపబ్లిక్'నాడు రెండు సైన్యాలు సరిహద్దులలో యుద్ధానికి మోహరించి నిలిచాయి అన్నది భారతదేశ కార్మికవర్గం మరువరాదు.

అలీన విధానం రక్షించుకుందాం

భారతదేశ అలీన విధానం:

భారతదేశ విదేశాంగ అలీన విధానాన్ని భారత కార్మికవర్గం పూర్తిగా బలపరచాలని ఈ మహాసభ కోరుతున్నది. భారత దేశం అలీన విదేశాంగ విధానానికి కట్టుబడి ఉన్నా, దేశం లోపల, బయటా పొంచివున్న ప్రగతి నిరోధక శక్తులు ఈ విధానాన్ని బలహీనపరచి అమెరికా సామ్రాజ్యవాదుల కబంధ హస్తాల్లోకి నెట్టాలని ప్రయత్నిస్తున్నాయి. మన విదేశాంగ విధానం మీద జరుగుతున్న ఈ దాడులను కార్మికవర్గం తిప్పికొట్టాలి. ప్రభుత్వంలో కూడా ఉన్న అన్నిరకాల ఊగిసలాటలను ఖండించాలి. అలీన విధానం వల్లే మనం యుద్ధ ప్రమాదానికి వ్యతిరేకంగా, ప్రపంచ శాంతి కోసం ప్రచారం చేయగలిగే వీలు కలిగింది. అమెరికన్ సామ్రాజ్యవాదుల యుద్ధోన్మాదాన్ని ఎండగట్టే అవకాశం మనకు మిగిలింది. భారతదేశ కార్మిక వర్గం-అన్ని కార్మికసంఘాలు సమిష్టిగా ప్రజా బాహుళ్యాన్నంతా చైతన్య పరచి అలీన విదేశాంగ విధానానికి అండగా ఉండేట్టు చేయాలి. తద్వారా అలీన విదేశాంగ విధానాన్ని బలోపేతం చేసుకోవాలి-రక్షించుకోవాలి.

40 ఏళ్ళుగా కొనసాగుతున్న మన అలీన విధానం భారతదేశ ప్రయోజనాలను చక్కగా కాపాడింది. దేశరక్షణకుపయోగ పడింది. ప్రపంచ వ్యాప్తంగా శాంతి కోసం జరుగుతున్న పోరాటానికి తోడ్పడింది. జాతీయ విముక్తి పోరాటాలకు ఊత మిచ్చింది. సామ్రాజ్య వాదశక్తులకు వ్యతిరేకంగా ప్రపంచ శాంతి శక్తులవేపు భారత దేశం మొగ్గు చూపింది.

అమెరికన్ సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా తన సార్వభౌమాధికారాలను రక్షించుకోవటానికి, దేశ రక్షణను దృఢ పరచు కోవటానికి, ఇండియా సోవియటు దేశాలమధ్య జరిగిన మైత్రి ఒడంబడిక భారతదేశానికి ఉపయోగ పడింది. ఈ మైత్రీ ఒడంబడిక అలీన విదేశాంగ విధానం యొక్క సృష్టే తప్ప వేరుగాదు. కార్మికవర్గం ఈ మైత్రి ఒడంబడికను బలవత్తరం చేయటానికి అన్ని ప్రయత్నాలను చేయాలి. గోర్బచేవ్-రాజీవ్‌ల మధ్య ఢిల్లీ ఒప్పందం రెండు దేశాలు ఏవిధంగా ప్రపంచశాంతికి కట్టుబడి ఉంటాయో నిరూపించింది. సోవియటు శాంతికోసం చేసే ప్రతిపాదనలన్నింటినీ భారతదేశం బలపరిచింది ఈ ఒప్పందం ద్వారా- అందుకే ఈ మహాసభ భారత-సోవియట్ల మధ్య జరిగిన ఒప్పందాన్ని బలపరుస్తున్నది.

అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని నికరంగా వ్యతిరేకిస్తున్న ప్రపంచ అలీన ఉద్యమాన్ని ఈ మహాసభ అభినందిస్తున్నది. ప్రపంచశాంతి కోసం జరుగుతున్న కృషిని, జాతి విముక్తి ఉద్యమాలను ఈ అలీన విధానం బలపరుస్తున్నది. జాత్యహంకార ప్రభుత్వాలకు వ్యతిరేకంగా, విముక్తి ఉద్యమాలను బలపరుస్తూ ప్రపంచశాంతి కోసం సాగుతున్నది 'అలీన విధాన ఉద్యమం' ప్రపంచ వ్యాప్తంగా, శాంతి కోసం-నిరాయుధీకీకరణ కోసం సాగుతున్న పోరాటంలో వివిధశక్తులకు బలాన్నిచ్చింది అలీన ఉద్యమం అందుకే దాన్ని రక్షించుకోవాలి కార్మికవర్గం.

* * *

శ్రీలంక—భారతదేశానికి మధ్యనకూడా సంబంధాలు పూర్తిగా బెడిసికొట్టాయి. తమిళుల సమస్యను జయవర్ధనే ప్రభుత్వం మిలటరీ అణచివేత ద్వారానే పరిష్కరించాలని ప్రయత్నిస్తున్నది. వేలాది తమిళ యోధుల్ని ఊచకోత కోస్తున్నది జయవర్ధనే ప్రభుత్వం. అత్యంత అనాగరికంగా తమిళుల్ని అణచివేసే విధానం జయవర్ధనే ప్రభుత్వం సాగిస్తున్నది సహజంగానే ఈ విధానం, రెండు దేశాల ప్రజలమధ్య అవగాహనను, రెండుదేశాలమధ్య సంబంధాలను దెబ్బతీసింది. ఈ వాతావరణాన్ని ఆసరాగా, అమెరికా సామ్రాజ్యవాదులు శ్రీలంకకు సహాయం అన్న పేరుతో ఆ ద్వీపంలో విస్తరిస్తున్నారు. రెండుదేశాల భద్రతకు ఇది ముప్పే. అందుకే తమిళుల సమస్యకు ఒక రాజకీయ పరిష్కారం అత్యవసరం. అప్పుడు మాత్రమే ఈరెండు దేశాలమధ్య బెడిసిన స్నేహ సంబంధాలు పునరుద్ధరించబడతాయి.

తమిళనాడు రాష్ట్ర సి.ఐ.టి.యు. ను ఈ మహాసభ ఈసందర్భంగా అభినందిస్తున్నది. తమిళ యోధులకు సహకారాన్నందిస్తూనే ఇతర రాజకీయ పార్టీలనుండివస్తున్న జాత్యహంకార, ప్రగతి నిరోధక నినాదాలకు వ్యతిరేకంగా పోరాతున్నది తమిళనాడు సి.ఐ.టి.యు. శ్రీలంక సార్వభౌమ పరిధుల్లోనే ఆ దేశ సమైక్యతకు భంగం కలగని రీతుల్లోనే తమిళుల సమస్యకు ఒక రాజకీయ పరిష్కారం వెంటనేకావాలి. ఇందుకు సి ఐ టి యు కృషి సాగుతున్నది ఈ మహాసభ శ్రీలంక, పాకిస్తాన్ ప్రజలకు తన సౌహార్ద్రాభినందనలు తెలియచేస్తున్నది ఉమ్మడి శత్రువును గుర్తించి ఓడించటంలో కార్మికవర్గ సౌభ్రాతృత్వం తప్పక విజయం చెందుతుందని ఈ మహాసభ విశ్వసిస్తున్నది.

శ్రీలంక సార్వభౌమ పరిధుల్లో, జాత్యహంకార విచక్షణకు వ్యతిరేకంగా పోరాడుతూనే, తమిళుల సమస్యకు పరిష్కారానికై ప్రయత్నిస్తున్న శ్రీలంక కమ్యూనిస్టుపార్టీ, ఇతర వామపక్షాలను ఈ మహాసభ అభినందిస్తున్నది.

* * *

భారత దేశాన్ని విచ్ఛిన్న చేయటానికి సామ్రాజ్యవాదులు సాగిస్తున్న కుట్రలో భాగంగా దేశంలో పెరుగుతున్న విచ్ఛిన్నకరశక్తులపట్లఈమహాసభ ఆందోళన చెందుతున్నది 'ఖలిస్తాన్' విచ్ఛిన్నకారుల హత్యాకాండ నిరాటంకంగా సాగుతున్నది. కుల మత దురహంకార శక్తులు కూడా దేశ సమైక్యతను సవాలు చేస్తున్నాయి. రామజన్మభూమి/బాబ్రీమసీదు అనే తగవు చుట్టూ తమ బలగాల్ని ఆయత్తం చేసుకుంటున్నాయి. కులమత శక్తులు, గూర్ఖా జాతీయ విముక్తి పేరుమీద డార్జిలింగ్‌లో విచ్ఛిన్నకర శక్తులు తమ హింసాత్మక విచ్ఛిన్నకర చర్యలను కొనసాగిస్తున్నాయి. త్రిపురలో టి.ఎన్.వి. దళాలు తమ అతివాద విధానాల్ని సాగిస్తున్నాయి అస్సాంలో, గుజరాత్‌లో, ఒరిస్సాలో, మహారాష్ట్రలో ఇంకా ఇతర రాష్ట్రాల్లో విచ్ఛిన్నకర ఉద్యమాలు ఏదో రూపంలో తలలెత్తుతున్నాయి.

కాంగ్రెస్ (ఐ) యొక్క విధానాలు ఈ అన్ని రకాల విచ్ఛిన్నకర శక్తులకు బలాన్నిస్తున్నాయి. దేశాన్ని అస్థిరీకరిం

విచ్ఛిన్న శక్తులను ఎదిరించి పోరాడుదాం

చటంలో విదేశీ హస్తమును:ని, రాజకీయా లను మతాన్నుండి వేరు చేయాలని నినా దాలు ఓవేపున ఇస్తూనే ఆచరణలోమాత్రం అత్యంత హేయమయిన కులమత శక్తు లతో కుమ్మక్కయి దేశ సమైక్యత కేభంగం కలిగిస్తున్నాయి కాంగ్రెస్ విధానాలు.

దేశ ఐక్యతను ర.ఓంచటం కోసం విచ్ఛిన్నకర ఉద్యమాలకు వ్యతిరేకంగా పోరాటంలో తమ వంతు పాత్రను నిర్వ హిస్తున్న పంజాబ్, అస్సాం, డార్జిలింగ్ జిల్లా కార్మికులను ప్రత్యేకంగా ఈ మహా సభ అభినందిస్తున్నది.

టి.ఎన్.వి. అతివాదులకు వ్యతిరేకంగా ఉపజాతి మరియు ఉపజాతేతర ప్రజలను కదిలించిన త్రిపుర సి ఐ.టి.యు. రాష్ట్ర కమిటీని, అక్కడ వామపక్ష ప్రభుత్వాన్ని మనసారా ఈ మహాసభ అభినందిస్తున్నది.

ఇటు కాంగ్రెస్(ఐ) నాయకత్వాన అటు బి.జె.పి.-హిందూమున్నాని దర్శకత్వంలోని కు ల మ త కూటములను నిర్ద్వంద్వంగా ఓడించిన కేరళ ప్రజలను ఈ సందర్భంగా మహాసభ అభినందిస్తున్నది.

విచ్ఛిన్నకర శకులకు వ్యతిరేకంగా నిక రంగా పోరాడిన పశ్చిమ బెంగాల్ రాష్ట్ర సి.ఐ.టి.యు. కమిటీని, అక్కడి ప్రజలను, నాయకత్వం వహించిన బెంగాల్ వామ పక్ష ప్రభుత్వాన్ని ఈ మహాసభ అభినంది స్తున్నది.

ఇన్నాళ్ళ దేశం అత్యంత క్లిష్టమయిన పరిస్థితులమధ్యన ఉన్నది సామ్రాజ్యవాద శకులు దేశాన్ని చిన్నాభిన్నం చేయాలని ప్రయత్నాలు సాగిస్తున్నాయి. రాష్ట్ర కమిటీలన్ని కూడా మరియు అన్ని అను బంధ సంఘాలు ఈ అపాయాన్ని గురించి వి చ్ఛి న్న క ర శకులకు వ్యతిరేకంగా, సామ్రాజ్యవాద కుట్రలకు వ్యతిరేకంగా, కాంగ్రెస్ (ఐ) ఆర్థిక రాజకీయ విధానాలకు వ్యతిరేకంగా తమ పోరాటాన్ని ముమ్మరం చేయాలని ఈ మహాసభ పిలుపిస్తున్నది. బృహత్తర కార్మిక ఐక్యత మాత్రమే దేశ ఐక్యతను రక్షించుకోగలుగుతుంది, అందుకే అన్ని కార్మిక సంఘాలు తమ శక్తులన్నిం టినీ కేంద్రీకరించి కార్మికవర్గ ఐక్యతను నిర్మించటానికి కృషి చేయాలని ఈ మహా సభ విజ్ఞప్తి చేస్తున్నది.

కాంగ్రెస్ (ఐ) నాయకత్వంలోని శక్తుల మీద ఘన విజయం సాధించిన కేరళ - పశ్చిమ బెంగాల్ ప్రజలకు, కార్మిక వర్గాన్ని ఈ మహాసభ హృదయపూర్వ కంగా అభినందిస్తున్నది నియంతృత్వ, కులమత శక్తులకు వ్యతిరేకంగా - ప్రజల ప్రయోజనాలకోసం వామపక్ష ప్రజాతంత్ర శక్తులు సి. పి. ఐ. (ఎమ్) నాయకత్వాన సాగించిన దీర్ఘకాలిక నిర్ణయాత్మక పోరా టంవల్లే పశ్చిమ బెంగాల్‌లో మరొకసారి విజయం సాధ్యమయ్యింది. ప్రజల ఆర్థిక కోరికలను రక్షించుటలో అక్కడి వామ పక్ష ప్రభుత్వం చేసిన దశాబ్దపు సేవ ఆ విజయాన్ని సుస్థిరం చేసింది.

కేరళలో కాంగ్రెస్ (ఐ) - ముస్లింలీగు- కేరళ కాంగ్రెస్ కూటమిని ఓడించిన వామ పక్ష ప్రజాతంత్ర శక్తుల ఘన విజయం, దేశ ఐక్యతకోసం, దేశాన్ని అస్థిరీకరించే ప్రయత్నాలు సాగిస్తున్న సామ్రాజ్యవాదు లకు వ్యతిరేకంగా పోరాడుతున్న దేశభక్త శక్తులందరినీ ఉత్సాహపరచింది. బి.జె పి. నాయకత్వాన విలసిల్లుతున్న హిందూమత దురహంకారాన్ని కేరళ విజయం చావుదెబ్బ కొట్టింది.

బెంగాల్‌లో వామపక్షాలు-కేరళలో వామ పక్ష ప్రజాతంత్ర శక్తులు సంవత్సరాల తరబడిగా సాగిస్తున్న సూత్రబద్ధ పోరాటం వల్ల సాధ్యమయిన ఈ ఘన విజయాలు దేశ వ్యాప్తంగా వామపక్ష ప్రజాతంత్ర శక్తు లను ఐక్య పరచటంలో దోహదంచేస్తాయి. కులమత విచ్ఛిన్నకర శక్తులను ఓడించా లంటే కార్మికవర్గం ఇతర శ్రమైక శ్రేణు లతో కలసి అన్ని దేశభక్త శక్తులను కలుపుకొని పోరాడితేనే సాధ్యం అన్నది ఋజువు చేశాయి. ఈ కేరళ, బెంగాల్ విజయాలు, అన్ని రాష్ట్ర కమిటీలు అను బంధ సంఘాలు ఈ విజయాన్ని దీనికున్న ప్రత్యేకతను ప్రజల మధ్యకు తీసుకెళ్ళాలి. తద్వారా కాంగ్రెస్ యొక్క అభివృద్ధి నిరోధక విధానాలకు వ్యతిరేకంగా పోరా టాన్ని విస్తృత పరచాలి.

నిరుద్యోగుల పోరాటం ట్రేడ్ యూనియన్ పోరాటంలో భాగం కావాలి

దేశంలో పెరుగుతున్న నిరుద్యోగాన్ని అరికట్టలేని ఈ ప్రభుతాన్ని 6వ సిఐటియు మహాసభ ఖండిస్తున్నది. ప్రతి పంచవర్ష ప్రణాళికతో బాటుగా పెరుగుతున్న నిరు ద్యోగ అంకెలను గమనిస్తే ఈ ప్రభుత్వం చెబుతున్న ప్రగల్భాల బండారం బయట పడుతుంది. మొదటి పంచవర్ష ప్రణాళి కాంతానికి 5.3 మిలియన్లు (53 లక్షలు) గా ఉన్న నమోదయిన నిరుద్యోగం నేటికి 30 మిలియన్లు (మూడు కోట్లు)గా పెరి గింది.

పట్టణప్రాంతాల్లో నిరుద్యోగాన్ని జయించటానికి ప్రభుత్వం దగ్గిర ఏ విధా నాలు లేవు. గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ వనరులను సృష్టించే పథకాలు మట్టి కర చాయి. ఇవ్వాళ్ళ గ్రామీణ ప్రాంతాల్లో నిరు ద్యోగం 50 మిలియన్లకు దరిదాపుల్లో ఉంటుంది.

పెట్టుబడిదారి వ్యవస్థలో నిరుద్యోగం అనివార్యంగా పెరుగుతుంది. అంతేకాదు ఉన్న ఉద్యోగాలకు కూడా ఏమాత్రం భద్రతలేనివరిస్థితి. ప్రతి కుటుంబంలో ఈ నిరుద్యోగుల్ని పోషించేబాధ్యత అని వార్యంగా ఆ కుటుంబం యొక్క ఆర్థిక సౌకార్యాలను దెబ్బతీస్తుంది. మూతబడు తున్న పరిశ్రమల ద్వారా ఉన్న ఉద్యో గాలు కోల్పోతున్న కార్మికులు ఈ నిరు ద్యోగ సైన్యంలో చేరుతున్నారు. రిక్రూట్ మెంట్ మీద నిషేదం, బంగారు కర చాలన విధానం ఈ నిరుద్యోగ సమస్యను ఇంకా జటిలం చేస్తున్నాయి. ప్రభుత్వం యొక్క నూతన ఆర్థికవిధానం, ఆధునాతనీ కరణ, కంప్యూటర్లు ఈ విధానాలన్ని కూడా ఉద్యోగాలమీద ఎక్కుపెట్టబడ్డ దాడులు.

ఈ పరిస్థితులలో-కార్మికవర్గంలో ఒక

తీర్మానాలు

భాగమయిన ఈ నిరుద్యోగుల్ని సంఘటిత పరచటం కార్మిక సంఘాల ప్రధాన బాధ్యత.

నిరుద్యోగానికి వ్యతిరేకంగా కేరళ రాష్ట్రకమిటీ సాగించిన ప్రజా ఉద్యమం ఎంతో గణనీయమయింది.అందుకుఆరాష్ట్ర సిఐటియు కమిటీని అభినందిస్తున్నాం. నిరుద్యోగులకు భృతినిచ్చి తనకున్న పరిమితమయిన అధికారాలు, వనరులతో ఎంతోకొంత ఉద్యోగ వసతులు సృష్టించటానికి నిజాయితీగా కృషిచేస్తున్న పశ్చిమ బెంగాల్ వామపక్ష ప్రభుత్వాన్ని అభినందిస్తున్నది ఈ మహాసభ.

అన్ని రాష్ట్ర కమిటీలు ఈ తక్షణ సమస్య మీద దృష్టిని కేంద్రీకరించాలని ఈ మహాసభ కోరుతున్నది. సంఘటిత కార్మిక ఉద్యమంలో భాగంగా గ్రామీణ, పట్టణ నిరుద్యోగ సైన్యాన్ని వెంటనే సమైక్య పరచి కార్యచరణలోనికి దింపాల్సిన అవసరం నేడెంతైనా ఉన్నది. ఉద్యోగ హక్కును రాజ్యాంగంలో పొందుపరచాలి. నిరుద్యోగ భృతిని ఇవ్వాలి, అన్న నినాదాలు ఈ వర్గం యొక్క ఆశలను ప్రతిబింబిస్తాయి. తద్వారా వాళ్ళ విశ్వాసాన్ని పెంచి కార్మిక ఉద్యమంతో మమేకం చేస్తుంది. ప్రభుత్వం యొక్క పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగులతో కలిసి నిరుద్యోగులు కూడా పోరాడుతారు.

ఆయా రాష్ట్రాల్లో నిరుద్యోగంమీద సభలను జరిపి రాజ్యాంగంలో ఉద్యోగ హక్కు, నిరుద్యోగ భృతి కోసం డిమాండు చేయాలని ఆయా రాష్ట్ర కమిటీలకు ఈ మహాసభ ఆదేశమిస్తున్నది. ఉద్యోగులు, నిరుద్యోగులు కలిసి ఉమ్మడిగా ప్రదర్శనలుచేసే ఏర్పాట్లు కూడా చేయాలని ఆయా రాష్ట్ర కమిటీలకు ఈ మహాసభ ఆదేశమిస్తున్నది.

హిందూస్థాన్ పాలిమర్సు

జూన్ 19వ తేదీన హిందూస్తాన్ పాలిమర్సు క్యాంటీన్ కమిటీ ఎన్నికల్లో గంగాధరరెడ్డి గ్రూపు అభ్యర్థులమీద సిఐటియు ఘన విజయం సాధించింది. పోలయిన 271 ఓట్లలో సిఐటియు అభ్యర్థులు 172 ఓట్లు సాధించారు.

యూనియన్ వార్తలు

షామియానా వర్కర్స్ పోరాటం

ఇటీవల ఏర్పాటయిన షామియానా సప్లై వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కార్మికులు తమ పోరాటంద్వారా కోర్కెలు సాధించుకున్నారు. యాజమాన్యాలకు-యూనియన్‌కు మధ్య జరిగిన ఒప్పందం వల్ల అదనంగా 35 నుండి 55 రూ॥ వరకు లాభం చేకూరింది. చట్టప్రకారం పని గంటల అమలుకు అదనపు పనికి గంటకు రెండున్నర రూ॥ చొప్పున ఇవ్వటానికి, మధ్యాహ్నం పని చేసినచో భోజనం, చట్టప్రకారం సెలవులు అమలు చేయటానికి యాజమానులు అంగీకరించారు. నెలరోజుల ఆందోళన, 20 మంది అరెస్టు ఈ పోరాటంలో ఇతర బాధలు కార్మికులు అనుభవించిన తరువాతే ఈ విజయం సాధ్యమయ్యింది.

భజరంగ్ జూట్ మిల్లు

కార్మికులఆందోళన ఫలితంగాభజరంగ్ జూట్ మిల్లు (గుంటూరు) యాజమాన్యం లేఆఫ్ కాలంలో కార్మికులకు చెల్లించాల్సిన సగం వేతనాన్ని చెల్లిస్తామని హామీ ఇచ్చారు. మిల్లు యజమానులు కార్మికులకు గతంలో చెల్లించవలసిన బోనసు, వేతన బకాయిలు చెల్లించలేమని, 10 శాతం ఆరు మాసాలవరకు వేతనాల్లో కోత విధించక తప్పదని, వర్క్‌లోడు పెంచాలని ప్రతిపాదించింది. కాని సిఐటియు ఆ ప్రతిపాదనలను వ్యతిరేకించి కార్మికులకు రావలసిన బకాయిలు చెల్లించాలని బేషరతుగా కంపెనీని తెరచి కార్మికులకు పని కల్పించాలని డిమాండుచేసింది. అదే సమయంలో వందలాది కార్మికులు ఆగ్రహంతో యాజమాన్యం బంగ్లా వద్ద బైఠాయించటంతో వారికోర్కెలు ఆమోదించక తప్పలేదు.

రైస్‌మిల్లు కార్మికుల విజయం ;

మే 27 నుండి, ఎఐటియుసి మానేజిమెంటుతో చేసుకున్న కార్మిక వ్యతిరేక ఒప్పందాన్ని ఖండిస్తూ సమ్మెలోనున్న తాడేపల్లి గూడెం రైసుమిల్లు కార్మికులు తమ కోర్కెలను సాధించుకొని 30-6-87 న సమ్మె విరమించారు.

34 రోజుల దీర్ఘకాలిక సమ్మె విరమణ సందర్భంగా కార్మికులు పెద్ద విజయోత్సవ సభ జరుపుకున్నారు. ప్రదర్శనలో జువ్వలు, మతాబులు కాల్చి వాళ్ళ ఆనందాన్ని వెలిబుచ్చారు.

జూన్ నెలాఖరున డిప్యూటి లేబరు కమిషనరు గారి సమక్షములో యజమానులతో కార్మికులకు ఒక ఒప్పందం జరిగింది. ఈ అంగీకారం ప్రకారము

* పోరి కార్మికులకు 8 గంటల పనికి రోజుకు 16.75 పైసలు చెల్లించుటకు.
* చట్ట ప్రకారము ఫిబ్రవరి 23 నుండి పెరిగిన బకాయీలు ఇచ్చుటకు
* ప్రసూతి వేతనముగా 1305 రూ॥ ఇచ్చుటకు
* రాత్రులందు పనిచేసినచో ఓవరుటైము ఇచ్చుటకు
* జట్టు కార్మికులకు బడిపోతరేటు జివో అమలుచేయుటకు ఒప్పందం కుదిరింది.

కర్నూలు సిటీబస్ కార్మికులు సిఐటియులో చేరిక

ఇంతకాలం ఏ.ఐ.టి.యు.సి నాయకత్వపు కుట్రలు, మోసాలకు బలయిన 200 మంది కర్నూలు సిటి బస్ కార్మికులు ఏ.ఐ.టి.యు.సి. తో తెగతెంపులు చేసుకొని సి.ఐ.టి.యు లో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తూ కార్మికుల ఐక్య పోరాటాలకు అంకితమయిన సి.ఐ.టి.యు. కార్మికుల అన్ని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తుందని కా॥గఫూర్, షద్రక్, బసవయ్య తెలిపారు.

యూనియన్ వార్తలు

వర్క్‌షాపులో సిఐటియు గెలుపు

సెంట్రల్ మెకానికల్ వర్క్‌షాప్ (ఖైరతాబాద్) యూనియను వెరిఫికేషను ఎన్నికలు జరిగాయి. అందులో సి.ఐ.టి.యు.132 ఓట్లు సంపాదించిఅత్యధిక మెజారిటీతో ఎ.ఐ.టి.యు.సి. (78)పై గెలిచింది.

హెచ్.సి.ఎల్

హైద్రాబాదులోని హెచ్.సి.ఎల్ లో జూన్ 24 న ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో సి.ఐ టి.యు, ఎ.ఐ.టి.యు.సి ఒకే ప్యానలుగా పోటీ చేశారు. ఎన్నికలు జరిగిన 9 స్థానాల్లో సి.ఐ.టి.యు అభ్యర్థి ప్రధాన కార్యదర్శి. పై ప్యానలు కు నాలుగు స్థానాలు లభించాయి.. ఎ.ఐ.టి.యు.సి.కి 2 స్థానాలు, సి.ఐ.టి.యు కు 2 స్థానాలు లభించాయి.

పోలీసుల దౌర్జన్యం నిరసన

డ్రైవర్ కృష్ణారెడ్డి పై పోలీసులు సాగించిన దౌర్జన్యాన్ని నంద్యాల మోటార్ వర్కర్స్ యూనియన్ (సి.ఐ.టి.యు) ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది. దౌర్జన్యానికి కారకులయిన పోలీసు అధికారులపై చర్య తీసుకోవాలని యూనియను సబ్ కలెక్టరుకు వినతి పత్రాన్ని సమర్పించింది.

కుశాయిగూడలో

కుశాయి గూడాలోని విజయ ప్యాక్ యాజమాన్యం ఇరవైఐదు మంది కార్మికులను పనిలోకి రానివ్వకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్నది. శ్రీ హనుమంత రావు అనే సూపర్‌వైజరును పనినుండి తొలగించింది. యాజమాన్యపు ఈ నిరంకుశ విధానాలను కుశాయిగూడా ఇండస్ట్రియల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యాదగిరి రావు ఖండించారు. మంచి నీరు, చేతులు కడుగటానికి సబ్బులు, డ్రెస్ అడిగినందుకే కార్మికులను పనులనుండి తొలగిస్తున్నది యాజమాన్యం. కనీస వేతనాలను యాజమాన్యం అమలు చేయటంలేదు అని యూనియను ఒక ప్రకటనలో విమర్శించింది.

తపాలా సిబ్బంది ధర్నా

పొదుపు పేరుతో తపాల శాఖ చేపడుతున్న ప్రజావ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా విజయవాడలో 10-6.87 న బంకింగ్‌హాం పోస్టాఫీసు వద్ద మూడు ప్రధాన సమాఖ్యల ఉద్యోగులు ధర్నా చేశారు.

రైల్వే

దక్షిణ మధ్య రైల్వే మజ్దూరు యూనియను (ఎ.ఐ.ఆర్.ఎఫ్) ఆధ్వర్యంలో జూన్ నెల 7 నుండి 13 వరకు బోనస్ రక్షణ ప్రచారము జయప్రదంగా నిర్వహించారు. అందులో భాగంగా సికింద్రాబాదులోని డివిజనల్ రైల్వే మేనేజరు కార్యాలయం వద్ద వివిధ బ్రాంచిలనుండి సుమారు 250 మందితో ధర్నా జరిపారు.

ఆఫీసర్లచే బాయ్‌కాట్ హెచ్. ఎం. టి.

తాత్కాలిక సహాయ బకాయీలను చెల్లించని యాజమాన్య ధోరణికి నిరసనగా ఇక్కడ హెచ్.ఎం.టి. లిమిటెడ్‌లోని 1200 మంది అధికారులు జూలై 1న అన్ని షిఫ్టులలో లంచ్ బాయకాట్ చేసినట్లు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. వి. మహేష్ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ హైవేశ్ (ఆర్ అండ్ బి)

ఆంధ్రప్రదేశ్ హైవేస్ (ఆర్ అండ్ బి) ఎంప్లాయీస్ యూనియను నర్సారావుపేట బ్రాంచ్ జనరల్ బాడీ సమావేశం జూన్ నెల 7వ తేదీ ఉదయం 10 గంటల నుండి నరసరావుపేట యూనియను కార్యాలయంలో జరిగింది. సమావేశంలో యూనియను రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ కొండ్రగుంట వెంకటేశ్వర్లు, శ్రీ ఎల్ సత్తయ్య గారలు పాల్గొన్నారు.

ఆర్ అండ్ బి

నర్సారావుపేట డివిజను ఆర్ అండ్ బి ఆరవ మహాసభ జూన్ 7న జరిగింది. 150 మంది కార్మికులు హాజరయ్యారు. రాష్ట్ర హైవేస్ యూనియను అధ్యక్షులు శ్రీకొండ్రగుంట వెంకటేశ్వర్లుగారు హాజరయినారు. నూతన కమిటీని ఎన్నుకొని హైవేస్ ఉద్యోగుల సమస్యలమీద తీర్మానాలు చేశారు.

ఏ. పి. యస్. ఆర్. టి. సి.

ఏ.పి.యస్.ఆర్.టి సి. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషను రాష్ట్రవ్యాపిత డిపో అధ్యక్ష, కార్యదర్శుల, కోశాధికారుల డివిజన్ రీజియన్‌రాష్ట్రఆఫీసుబేరర్ల సమావేశం జూన్ 7న హైదరాబాదు ఆఫీసులో జరిగింది రాష్ట్ర మహాసభ డిశంబరులో జరపాలని సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్ర సిఐటియు భవననిధికి విరాళాలు సేకరించాలని కూడా ఈ సమావేశం నిర్ణయించింది.

రైల్వే

దక్షిణమధ్య రైల్వే ఎంప్లాయీస్‌యూనియను బిట్రగుంటలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, పార్లమెంటు సభ్యులు శ్రీ భీమిరెడ్డి నరసింహారెడ్డి బిట్రగుంటలోకోషెడ్ అభివృద్ధికై ప్రజా ఉద్యమాన్ని నిర్మించి పోరాడటానికి సిద్ధంకావాలని పిలుపిచ్చారు. రైల్వే సలహా సంఘం కేంద్రప్రభుత్వ స్థాయిల్లో తాముకూడా కృషి సాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఒక 100 క్వార్టర్లు, 300 ఎకరాల భూమివి ఇంకా కోట్లాది రూపాయల ఆస్తులను నిరుపయోగంగా ఉంచటానికి కేంద్ర ప్రభుత్వ వైఖరే కారణమని ఆయన వివరించారు.

లక్ష్మీదాస్ గారి వర్ధంతి సభ

విజయవాడ యూనియను కార్యాలయంలో ఎ. పి. హైవేస్ ఆర్ అండ్ బి ఎంప్లాయీస్ యూనియను మెకానికలు

హైద్రాబాదు నగర కౌన్సిలు సమావేశం

డివిజను వారు వర్కు గార్డిడు కార్మిక ఉద్యమ నిర్మాత కా॥ పి. లక్ష్మిదాసుగారి వర్థంతి సభ జరుపుకున్నారు. సభలో పాల్గొన్న కార్మికులు కా॥ లక్ష్మిదాసుగారి చిత్రపటానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి ఆయన ఆశయాలను సాధిస్తామని ప్రతిన బూనారు.

హైదరాబాదు నగర సిఐటియు కార్యక్రమం

జూన్29న హైద్రాబాదునగరసిఐటియు ఆఫీసులో సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. జూలై 21న జరుగబోవు ప్రభుత్వరంగ సంస్థల సమ్మెను జయప్రదం చేయటానికి కార్యకర్తలు కదిలి వెంటనే పరిశ్రమల దగ్గర సభలు సమావేశాలు జరిపి ప్రచారాన్ని జరపటానికి చొరవ తీసుకోవాలని నిర్ణయించారు.

ఈ సమావేశంలో 200 ముఖ్య కార్యకర్తలుపాల్గొనికార్యక్రమంగురించిచర్చించి రూపొందించుకున్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు హాజరయి ప్రసంగించారు.

*　　*　　*

5 7 87న హైదరాబాదు నగర సి. ఐ. టి. యు. కార్యాలయంలో కౌన్సిలు సమావేశం జరిగింది. గత పదిహేసాల కార్యకలాపాల సమీక్ష అనంతరం భవిష్యత్తు కార్యక్రమాలుగా రాష్ట్ర సిఐటియు పిలుపుమేరకు ఆగష్టులో హైద్రాబాదు నగరంలో విద్యార్థి యువజన సంఘాలతో కలిసి నిరుద్యోగ సదస్సునేర్పాటు చేయాలని నిర్ణయించింది.

అట్లాగే అగష్టులో శ్రామిక మహిళల సదస్సునుకూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

జూలై 21న ప్రభుత్వరంగ సంస్థలకు పూర్తి మద్దతునిస్తూ 10 వేల కరపత్రాలు, పరిశ్రమ వారీగా గేటు మీటింగులు విస్తృత ప్రచారంచేయాలని నిర్ణయించింది.

ఆగష్టు 3న ఎన్.సి.సి పిలుపు మేరకు కనీసం 200 మంది వివిధ పరిశ్రమల్లోని కార్మికులు సత్యాగ్రహంచేసి అరెస్టు కావాలని అందుకు ఏర్పాటు చేయటానికి కౌన్సిలు తీర్మానించింది.

మెదక్ జిల్లా సిఐటియు సమావేశం

జూన్ 28న సిఐటియు కార్యకర్తల,అభిమానుల జనరల్‌బాడీ సమావేశం సంగారెడ్డిలో ఆర్ అండ్ బి నాయకులు శ్రీ ఎస్ నాగభూషణం అధ్యక్షతన జరిగింది. మొత్తం 125 మంది హాజరయిన ఈ సభకు బొంబాయి 6వ అఖిల భారత సిఐటియు మహాసభ సందేశాన్ని రాష్ట్ర సిఐటియు అధ్యక్షులు కా॥ వరసా వివరించారు. రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కొండ్రగుంట వెంకటేశ్వర్లు, కోశాధికారి రఘుపాల్, కామ్రేడ్ సుధాభాస్కర్ కూడ ప్రసంగించారు.

ఏలూరులో జూట్ లాకౌట్ ఎత్తివేయాలి

ఎనభై రోజుల జూట్ మిల్లు లాకౌట్ గురించి 14.6.87 న ఏలూరు మునిసిపల్ ఆఫీసు ఆవరణలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ సిఐటియు అధ్యక్షులు వర్నా సత్యనారాయణ లాకౌట్ వెంటనే ఎత్తివేయాలని డిమాండు చేశారు. కార్మిక శాంతిని ఏర్పరచేందుకు కలిసివచ్చే కార్మిక సంఘాలతో యజమానులు చర్చలు జరపాలని కోరారు. 5 వేలమంది కార్మికులు లాకౌట్‌కుగురై వాళ్ళ కుటుంబాలతో బాటుగా ఆకలి బాధలకు గురై అలమటిస్తున్న పరిస్థితిని కొనసాగనీయరాదని ఆయన చెప్పారు.

జూలై నెలలో నక్సలైట్ల విచ్ఛిన్నకర చర్యలను నిరసిస్తూ కృష్ణా జూట్‌నువెంటనే తెరవాలని వేలాదిగా కార్మికులు ఇతర 6 సంఘాల పిలుపుకు స్పందించి ప్రదర్శనలో పాల్గొని కలక్టరుకు మెమొరాండం సమర్పించారు.

రక్షణ కార్మిక సమ్మె జూలై 24

అఖిల భారత రక్షణోద్యోగుల సమాఖ్య పిలుపు మేరకు ఈనెల 24వ తేదీన సమ్మె జరుపుతున్నట్టు నగరంలోని డి.ఆర్.డి.ఎల్, డి. ఎం. ఆర్. ఎల్, ఎ. డి. ఆర్. ఎల్, ఉద్యోగ సంఘాలు డి. ఎల్. డి. వో సమన్వయ కమిటీ తరపున సమ్మె నోటీసు అందచేశారు.

ఇందులో భాగంగా జరిగిన జూన్ 17న ధర్నాలో మూడు రక్షణ లేబరేటరీల ఉద్యోగులు పాల్గొన్నారు. ధర్నాను సమాఖ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ జి టి. గోపాలరావు ప్రారంభించారు.

విద్యుచ్ఛక్తి రంగంలో కార్మికుల సమ్మె

ఆంధ్ర ప్రదేశ్‌లో జూలై 1 నుంచి విద్యుచ్ఛక్తి బోర్డులోని ఒక కార్మిక యూనియను (రిజిస్టరు నెం. 327) సమ్మె చేస్తున్నారు. అంతకుముందు సమ్మె నోటీసులిచ్చిన టి.ఎన్.టి.యు.సి. యూనియను మరియు 1004 యూనియనుతో విద్యుచ్ఛక్తి బోర్డు ఇదివరకే ఒప్పందం చేసుకున్నది. అయితే ఈ రెండు సంఘాలు చేసుకున్న ఒప్పందంవల్ల విద్యుచ్ఛక్తి బోర్డులోని కార్మికులకు నష్టం జరిగిందని సమ్మె చేసున్న కార్మిక సంఘం ఆరోపించింది. 1984 ఏప్రిల్ నుంచి అమలులోకి రావాల్సిన ఒప్పందం 1986 జూలై నుంచి అమల్లోకి వచ్చేట్టుగా ఒప్పందం జరిగిందని తద్వారా కార్మికులు నష్టానికి గురవుతున్నారు. గత సంవత్సరం ఆందోళనలో డిస్మిస్ చేయబడ్డ కార్మికులను పనిలోకి తీసుకోవాలని, లోయరు సీలేరులో పనిచేసిన కార్మికుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని ఇంకా ఇతర కోరికలపై విద్యుచ్ఛక్తి రంగంలోని 327 యూనియను సమ్మె చేస్తున్నది.

అఖిల భారత విద్యుచ్ఛక్తి కార్మికుల ఫెడరేషన్ అధ్యక్షులు ఇ. బాలానందన్ సమ్మె చేస్తున్న కార్మికుల కోరికలను వెంటనే పరిష్కరించమని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు.

హైదరాబాద్ టెలిఫోన్సు

'హైదరాబాదు టెలిఫోన్సు'లో పెంచిన క్యాంటీను రేట్లకు వ్యతిరేకంగా కార్మికులు ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారు. 24.6 87 నుండి క్యాంటీను బహిష్కరణ రిలే నిరాహారదీక్షలు లాంటి ఆందోళనా కార్యక్రమాలు చేపట్టారు.

ఇది ప్రైవెటైజేషన్ కాక మరేమిటి?

ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేట్ వ్యక్తులకు దఖలు పరచడం రాజీవ్‌గాంధీ "నూతన" ఆర్థిక విధానంలో ఒక భాగం. అలా చేయరాదని ప్రజా తంత్ర ఉద్యమం, ప్రత్యేకించి ట్రేడ్‌యూనియన్ ఉద్యమం కోరుతున్నాయి.

అలా కోరినప్పుడల్లా "అవి వట్టి పుకార్లే తప్ప నిజం కావు" అని రాజీవ్ గాంధీ నుండి ఛోటా, ఐ.ఎన్.టి.యుసి నాయకుని వరకు "సత్తెపెమాణం" అంటూ ఒట్టేసుకుని మరీ చెప్తుంటారు.

కాని నిజాలు దాగవు.

ప్రైవెటీకరణ అంటే మొత్తం ఫ్యాక్టరీనే అప్పజెప్పాల్సిన అవసరంలేదు. ఫ్యాక్టరీని నడిపే సూత్రధారిత్వాన్ని అప్పజెపితే చాలదా?

హర్యానా రాష్ట్రంలో కర్నాల్ దగ్గర ఒక రిఫైనరీ కడుతున్నారు. క్రూడ్ అయిల్‌ను వివిధరకాల ఆయిల్స్‌గా తయారు చేయడం దీనిపని. ఈ రిఫైనరీ ఖర్చు 1985 ధరవరల్లో రు 1233 కోట్లు. ఇందుకుగాను రు 347 కోట్లు పెట్టుబడితో ఒక కంపెనీని ఏర్పాటు చేసి దాని ద్వారా ఈ రిఫైనరీని నడుపుతారు. ఆయిల్ రిఫైనరీ-నిర్వాహణకు కావలసిన ఆర్థిక సాంకేతిక,నిర్వాహణా సామర్థ్యాలు ప్రభుత్వరంగ సంస్థ ఇండియన్ ఆయిల్ కంపెనీకేవుంది. మరే ప్రైవేట్ కంపెనీకి లేదు.

కాని కర్నాల్ ఫ్యాక్టరీకి ప్రభుత్వం తాతాకంపెనీతో ఒక సమిష్టి నిర్వాహణా ఒప్పందం కుదుర్చుకున్నది. ఆ ఒప్పందం మేరకు కంపెనీ ఏర్పాటుకు అవసరమైన రు 347 కోటలో 26 శాతం. అంటే షుమారు 90 కోట్లు తాతాకంపెనీ, మరొక 90 కోట్లు ఇండియన్ ఆయిల్ కంపెనీ పెడతాయి మిగతా సొమ్ము షేర్ల రూపంలో ప్రజల వద్దనుండి సేకరిస్తారు.

అంటే మొత్తం పెట్టుబడిలో (రు1233 కోట్లు తాతా గారి వాటా రు 90 కోట్లు, 8 శాతం కన్నా తక్కువ. కాని కంపెనీ నిర్వాహణలో కీలకమైన వ్యక్తి మేనేజింగ్ డైరెక్టర్‌ను తాతా కంపెనీ ఎల్లప్పుడూ నామినేట్ చేస్తుంది. చైర్మన్‌కు నిర్వహణ అధికారాలు వుండవు. అలాంటి "అజాగళస్తానాన్ని మాత్రం తాతా, ఐ.ఓ.సి లు చెరొక దఫా రెండేళ్ళ కొకసారి నామినేట్ చేస్తారు.

డ్రైవింగ్ వీల్ ఎప్పుడూ తాతా గారి మనిషి చేతిలో వుంటుంది. పెట్టుబడి మొత్తం 92% ఇతరులది.

దీనిని ప్రైవెటైజేషన్ కాక మరేమంటారో చెప్తారా కాంగ్రెస్ నేతలు? ట్రేడ్ యూనియన్ రంగంలో వారి తైనాతీలూ?

మానవత్వం మల్లెలు విరిసిన వేళ..

జూన్ 29. భారత రాజధానీ నగరం. ఉదయం తొమ్మిదికి వళ్లు విరుచుకొని, మత్తు దించుకొని రోజూవారి పనికి పూనుకోబోతున్నది.

ఇంతలో భగ్గున మంటలు లేచాయి. కానాట్ ప్లేస్‌అంతా పొగ మంచులా కమ్మింది ఐదు అంతస్తుల అందాల భవనం అన్సాల్ భవన్ నిప్పులు చెరగడం ప్రారంభించింది. భవనంలో, మంటల మధ్య, పొగలు చుట్టుముటుతుంటే భవనంలో వారు అరవై మంది హాహాకారాలు చేశారు. మృత్యువు వెన్నాడి తుది క్షణాలు లెక్కలుపెడుతున్న ఆ అభాగ్యులకు ఎక్కడా తమను రక్షించగల మహాత్ములు కనిపించలేదు. ఏ దేవుడూ వారి మొర ఆలకించి, ఉద్ధరణకు పూనుకోలేదు.

భవన్‌లో కనీస అగ్ని రక్షక యంత్రాలు లేవు. ఫలితంగా అగ్నిమాపక దళాలు నిస్సహాయంగా నిలిచిపోయాయి. కొంతసేపు. రక్షణకు వచ్చిన హెలీకాప్టర్లు రోటార్ల వేగానికి నిప్పును పెంచాయి తప్ప, తగ్గించలేక పోయాయి. తప్పించలేకనూ పోయాయి.

సరిగా అలాంటి నిస్సహాయ సమయాన
పక్కన ఇంకా నిర్మాణంలోనే ఉన్న భవనం నుండి
నిప్పులలో మాడనున్న 60 మందికి
ఐదుగురు యువకులు సాహసించి చేయందించారు.

ముస్తాభవుతున్నా భవనంలో నిర్మాణ సామాను పైకెత్తే ట్రాలీ వుంది. దానికున్న పుల్లీక అందుబాటులో వున్న సామానుతో తాత్కాలికంగా ఒక బ్రిడ్జిని నిర్మించారు. కాని దాని రెండవ కొసను ఎక్కడో-ఎక్కడో కాదు అన్‌సాల్ భవన్‌లో స్థిమితంగా నిలిచే చోట కట్టాలి. పుల్లీ వెళ్లినంత దూరం, క్రేన్ మొన చేరగలిగినంత వరకూ ఇద్దరూ యువకులు చేరారు. కాని అవతల కొన అందదే.

అప్పుడే ఒక యువకుడు తామే తయారుచేసిన బ్రిడ్జి చివరవరకు పాకాడు. చేతి బలం కొద్దీ తాడు విసిరాడు. దానిని కిటికీకి కట్టమని లోపలి వారికి కేకలు పెట్టి చెప్పారు. విసిరిన తాడు మధ్యలోనేజారుతోంది. ఒకసారికాదు రెండుసార్లు. కిటికీ దగ్గరకు చేరినా అవతలి మనిషి అందుకునేలోగానే క్రిందకు జారిపోతున్నది ...కాని ఆ యువకుని ఏకాగ్రత, కిటికీ అవతల మనిషి చాకచక్యం కొత్త వారధికి తుదిరాయి వేసింది. అప్పటికి బ్రతికి వున్న వారందరినీ ఒకొక్కరినే ఇవతలకు చేరవేశారు. ఇది సాధించినది ఏ నిపుణులో కాదు. ఆరితేరిన అధికార వర్గం కాదు.

వారు ఐదుగురు యువకులు. ఒకరిపేరు మరొకరికి తెలియదు. ముఖ పరిచయమూలేదు. ఆ భవన నివాసులో, వాసులో

(మిగతా 17వ పేజీలో)

సి.ఐ.టి.యు భవన నిధి

(గతంలో ప్రకటించిన తరువాయి)

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లోని
తారాపూర్ &కో కార్మికులు

విశాఖపట్నం		2000.00
బండి రాజయ్య	(ఇల్లెందు)	20.00
తంద్ర ఐలయ్య	(,,)	50.00
ఎన్. రాజమల్లు	,,	50.00
ఎ. రాములు	,,	50.00
బి. నరసయ్య	,,	100.00
యు. పెరుమాళ్లు	,,	50.00
పి. సీతారామయ్య	,,	100.00
ఎమ్. ఈశ్వరయ్య	,,	50.00
కె.వి.ఆర్. ఆంజనేయులు		50.00
కె. కుమార స్వామి	,,	50.00
అహమ్మద్ ఖాన్	,,	35.00
విక్రం రావు	,,	50.00
ఎమ్. ఎన్. చారి	,,	100.00
ఎమ్. బాలయ్య	,,	60.00
కె. ముత్యాలు	,,	50.00
చంద్ర ప్ర్యా ప్రికేటర్స్, విశాఖపట్నం		5,000.00
అల్లూరి గారి ద్వారా, పశ్చిమ గోదావరి జిల్లా		5,000.00
నిజాం షుగర్ ఫ్యాక్టరి ఎంప్లాయిస్ యూనియన్, అమృతనగర్		500.00
ఎ.పి. ప్రెస్ వర్కర్స్ యూనియన్, విజయవాడ		300.00
ఎ పి.డి.డి సి. ఎంప్లాయిస్&వర్కర్స్ యూనియన్, విజయవాడ		116.00
జి. జనార్థనరావు (రైల్వే) హైదరాబాద్		50.00
ఎ.పి.యస్.ఆర్.టి సి. కర్నూల్ డివిజన్ కార్మికులు, కర్నూల్		550.00
ప్రతాపరెడ్డి, ఎ.పి.యస్.ఆర్.టి.సి. బస్ డిపో, చార్మినార్		100.00
ఎ.పి.యస్.ఆర్.టి.సి. వనపర్తి బస్ డిపో, వనపర్తి		160.00

బి హెచ్ ఇ ఎల్ కాల్పులలో ఒకరి మృతి

నిర్లక్ష్యంతో రోగుల ప్రాణాలు హరిస్తున్న డాక్టర్లపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న భారత హెవీఎలక్ట్రికల్స్ కార్మికులపై జూన్ 13న పోలీసులు జరిపిన పైశాచిక కాల్పుల్లో ఒక కార్మికుడు మృతి చెందాడు. నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. శ్రీ టి. ప్రభాకర్ అనే సి.ఐ.టి.యు. కార్మికుడికి కుడివైపు ప్రక్క టెముకల క్రిందనుంచి తూటా దూసుకువెళ్ళింది. ఈ దారుణమైన సంఘటనను సిఐటియు ఖండించి వెంటనే బాధ్యులైన పోలీసులను తగు చర్య తీసుకోవాలని, జ్యుడిషియల్ ఎంక్వైరీ వేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.

ఇతర సంఘాలు కూడా అదే రకంగా డిమాండుచేసి రెండవరోజు బి. హెచ్. ఇ. ఎల్. బంద్ జరిపారు.

ప్రభుత్వం జ్యుడిషియల్ ఎంక్వైరీకి మాజీ న్యాయాధిపతితో ఒక కమిటీని వేసింది.

మల్లెలు విరిసిన వేళ

(16వ పేజీ తరువాయి)

కాదు. ఒక రాష్ట్రం వారూ కాదు. ఆహుతి కాబోతున్నది వారి బంధువులో స్నేహితులో అసలుకాదు.

అయినా మానవత్వం వారిని పురికొల్పింది.
జీవకారుణ్యం ఆలోచింప జేసింది.
యవ్వనోత్సాహం కార్యోన్ముఖులను చేసింది.
ప్రకృతి కరాళనృత్యానికి సంకెళ్లు వేయించింది.
టూరిజం విద్యార్థి అలెగ్జాండర్ థామస్
మరో బాటసారి మురళీధరన్
ఇరాకీ విమాన సంస్థ ఉద్యోగి మహమ్మద్ ఖాన్
నాల్గవ వాడు షామీన్ అహమద్
ఐదవ వారి పేరు గూడా తెలియదు
అతను మాత్రం సిక్కు మతస్థుడు
మతం అంటే కత్తులునూరి కుత్తుకలు తెగగొట్టటంగా
భావిస్తున్న ఈనాడు

మరో రాష్ట్రం వాడు కనిపిస్తే చంపేందుకు ఆయుధం
ఏదీ అని వెతికే ఈదేశంలో

ఢిల్లీ నగరమంతా కర్ఫ్యూ కంపుతో వేగిపోతున్న ఈ
రోజుల్లో

ఒక హిందూ
ఇద్దరూ ముస్లింలు
ఒక క్రిస్టియన్
మరో సిక్కు

కలిసి చేసిన యోచన. కదిలి కట్టిన వారధి,
షుమారు 60 మందిని రక్షించిన ఆ సమయం

నేటి దేశ స్థితిలో
మల్లెల విరిసిన వేళ. ..
ఐక్యతా పరిమళం వెదజల్లినవేళ

భారతదేశ సమైక్యతకు యువత నిర్మించబోయే వారధికి చిహ్నంగా నిలుస్తుంది. కులం, మతం, ప్రాంతాల అగ్నికీలలో వేగుతున్న దేశానికి ఈ బ్రిడ్జి వేగుచుక్క కావాలి.

ఆర్టీసిలో ఒప్పందం-ఒక పరిశీలన

ఆర్టీసిలోని రెండు ప్రధాన యూనియన్లయిన ఎంప్లాయిస్ యూనియన్ మజ్దూర్ యూనియన్లు ఇటీవల సమ్మె నోటీసులు ఇచ్చాయి. 1985వ సం॥లో జరిగిన వేతన సవరణ ఒప్పందంలోని 17వ క్లాజులో ఉన్నట్లుగ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెరిగినట్లుగ డి. ఎ. సి.సి.ఎ. మరియు హెచ్.ఆర్.ఎ.లు పెంచాలని ఇ. యు. సమ్మె నోటీసులోని డిమాండ్లు ఒప్పందం లోని క్లాజులో తగిన విధంగా సవరణ (appropriate revision) అన్న పదానికి భాష్యం చెప్పడంలోనే యూనియన్‌కు యాజమాన్యానికి విభేదాలొచ్చాయి. డి. ఎ. సి.సి.ఎ. మరియు హెచ్.ఆర్.ఎ. లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెంచిన రేట్లను మాత్రం ఇస్తామని యాజమాన్యం వాదన. కాని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 1-1 86 నాటి డి.ఎ. మూల వేతనములో కలిపి దానిమీద కూడ అలవెన్సులు వస్తున్నాయి కాబట్టి ఆర్టీసి కార్మికులకు కూడా 1-1-86 నాటి డి.ఎ. మీద కూడా మిగతా అలవెన్సులు లెక్కకట్టి ఇవ్వాలని, తగిన సవరణ (appropriate revision) అంటే అర్థం అదే అని ఇ.యు వాదన.

అయితే ఆర్టీసి కార్మికులందరు కూడా తమ డి.ఎ, సి.సి.ఎ మరియు హెచ్.ఆర్.ఎ. లు రాష్ట్ర ప్రభుత్వోద్యోగులతో ముడిపెట్ట బడ్డాయి. కాబట్టి తమకు 1-1-86 నాటి డి. ఎ మూలవేతనంలో కల్పిన స్కేల్సు ఇవ్వకపోయినా కనీసం 1-1-86 నాటి డి.ఎ మీదకూడా అలవెన్సులను ఇవ్వాలనేది న్యాయమని భావించారు. అందుకనే మజ్దూర్ యూనియన్‌కూడ తన ఇతర అనేక డిమాండ్లతో బాటు ఈ డిమాండును కూడ తన సమ్మె నోటీసులో జతపర్చింది.

ఈ న్యాయమైన డిమాండ్లకోసం సమ్మె జరిగితే హృదయ పూర్వకంగా అటువంటి సమ్మెను తాను బలపరుస్తానని ఫెడరేషను తెలియజేసింది.

అయితే దురదృష్టవశాత్తు ఎంప్లాయిస్ యూనియన్ 22-6-87 నుండి సమ్మె చేస్తానని మజ్దూర్ యూనియన్ 24-6-87 న రెండురోజుల సమ్మె చేస్తామని ప్రకటించాయి. అదీగాక ఇయు కేవలం డి.ఏ. సి సి.ఎ హెచ్.ఆర్.ఎ లకే పరిమితంకాగా ఎ.ఎ.యం.యు. అనేక ఇతర డిమాండ్లను కూడ చేర్చింది కాబట్టి న్యాయమైన మరియు కనీస అంగీకృత డిమాండ్ల సాధనకొరకై అన్ని యూనియన్లు కలిసి ఒకటే తారీఖు నుండి సమ్మెలోకి వెళ్ళాలని ఫెడరేషను తరపున రెండు యూనియన్లకు ఉత్తరాలు వ్రాయడం జరిగింది. కార్మికులలో ఐక్యతా భావాన్ని పెంపొందించడానికి పైన తెలిపిన విషయాలతో ఫెడరేషను తరపున ఒక కరపత్రాన్ని ఆర్టీసి కార్మికులలో విరివిగా పంచడం జరిగింది. కార్మికులలో దీనికి మంచి ఆదరణ లభించింది. అయితే ఆశించిన ఫలితం లభించలేదు. కాబట్టి గుర్తింపు సంఘమైన ఇ.యు సమ్మె చేస్తే అదే తారీఖు నుండి ఫెడరేషన్ కూడ సమ్మెలో పాల్గొంటుందని ఫెడరేషన్ ప్రకటించింది. అయితే సమ్మె చేస్తామని ప్రకటించిన రెండు యూనియన్లు కూడా సమ్మె సన్నాహాలు చేయకుండా యాజమాన్యంతో ఒప్పందం చేసుకోటానికి పోటీ పడ్డాయి. ఇ.యు చేసుకున్న ఒప్పందం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెరిగినట్లుగా సి.సి.ఎ, డి.ఎ లు పెరిగాయి. అయితే 1-1-86 నాటి డి. ఎ మీద హెచ్.ఆర్.ఎ మాత్రం లభించలేదు. డి.ఎ మీద కూడ హెచ్.ఆర్.ఎ వస్తే కార్మికులకు ఇంకా లాభం జరిగిఉండేది. కాబట్టి 1985వ సం॥ ఒప్పందంలో లోపముందని అనుకోవచ్చు. అయితే దీన్ని ఒదిలే సమస్యకాదని దీని మీద మరల డిసెంబరులో యాజమాన్యంతో చర్చిస్తామని ఇ.యు చెప్తున్నది. 1-1-86 నాటి డి. ఎ మీద హెచ్.ఆర్.ఎ ఇచ్చే సమస్యేలేదని యాజమాన్యం చెప్పినట్లుగా పత్రికలలో వచ్చింది. మరి లోగుట్టు పెరుమాళ్ళకెరుక.

ఇక మజ్దూర్ యూనియన్ సంగతికి వస్తే వారు దాదాపు 50 డిమాండ్లు పెట్టారు. వారు వేసిన కరపత్రంలో 29 గురించి మాత్రమే ఉంది. కొన్ని చిన్నచిన్న డిమాండ్లతో బాటు అనేక డిమాండ్లను గురించి యాజమాన్యం సమస్యను పరిష్కరించడానికి అంగీకరించినదని చెప్పినవి అనేకం. అడ్మినిస్ట్రేటివ్ గ్రవుండు మీద కార్మికులను యాజమాన్యం బదిలీ చేయవచ్చని గతంలో యాజమాన్యంతో ఒప్పందం చేసుకున్న మజ్దూర్ యూనియన్ ఇప్పుడు యాజమాన్యం ఎంప్లాయిస్ యూనియన్‌తో కుదుర్చుకున్న అగ్రిమెంటు దృష్ట్యా యాజమాన్యం ట్రాన్స్‌ఫర్ పాలసీని మార్చటానికి సిద్ధంగా లేదని చెప్తున్నది.

వర్క్‌షాపుల్లో మూవింగ్ ఆవరేజ్ పద్ధతిని రద్దుచేయటాన్ని గురించి యాజమాన్యం పరిశీలించటానికి అంగీకరించిందని చెప్తున్న మజ్దూర్ యూనియన్ గతంలో తాను గుర్తింపు సంఘంగా ఉన్నప్పుడు దీన్ని ఎందుకు అంగీకరించిందో వివరణ ఇవ్వవలసి ఉన్నది.

విడివిడిగా సమ్మెనోటీసులు ఇచ్చి సమ్మె చేయకుండానే యాజమాన్యాన్ని భయపెట్టగలిగామని ఆ విధంగా అనేక సమస్యలను పరిష్కరించగలిగామని చెప్పుకొంటున్న ఈ యూనియన్లు అందరు కలిసి ఒకే రోజు నుండి సమ్మెలోకి పోతున్నట్లుగా సమ్మెనోటీసు ఇచ్చి నిజంగా ఐక్యపోరాటంలోకి పోతే ఇంకా ఎన్ని డిమాండ్లు సాధించబడేవో, కార్మికులకు ఇంకా ఎంత మేలు జరిగేదో ఆలోచిస్తే బాగుంటుంది.

ఎంప్లాయిస్ యూనియన్ ఎలాగూ సమ్మె చేయదుకాబట్టి వారితో కలిసి ఐక్యపోరాటం జరిపే సమస్యలేదని మజ్దూర్ యూనియన్ చెప్పడంగానీ, మజ్దూర్ యూనియన్ చీలికవాద యూనియనని కాబట్టి వారు ఎప్పుడూ కలిసిరారని ఇ.యు చెప్పడం ఈ రెండూ కూడ పూర్తిగా వాస్తవాలు కాదు. ఎందుకంటే కొన్నిసార్లు వారు కలిసి రావడానికి ఇష్టపడి వీరు, వీరు కలిసి రావడానికి ఇష్టపడితే వారు ఆయా అవకాశాలను ఉపయోగించుకోలేదు. కాబట్టి ఒకరి నొకరు నిందించుకోవడంలో లాభంలేదు. ప్రతివారు చీలికవాదాన్ని ఓడించండి అని ఐక్యఉద్యమంలోకి రండని కేవలం నినదించడంవలన లాభంలేదు. దానికోసం ఆర్టీసీలోని అన్ని యూనియన్లు చిత్తశుద్ధితో ప్రయత్నించాలి. అప్పుడే అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలు పరిష్కరించబడేఅవకాశముంది.

దగా కోరు ధరల సూచీ

వినిమయ ధరల సూచీ దగాకోరుతనం తెలియాలంటే ఈ సూచీ ఎలా తయారౌతుంది. అనే విషయం ముందుగా తెలుసుకోవాలి.

మొట్టమొదట మనం గమనంలో వుంచుకోవలసిన విషయం ఒకటి వుంది. ఈనాడు మనకున్న సూచీ కేవలం వినిమయ ధరల సూచీ మాత్రమే. అది జీవన ప్రమాణాల సూచీ కాదు. జీవన ప్రమాణాల సూచీ గనుక చూపవలసివస్తే సామాజికంగా వచ్చే మార్పులన్ని అవి చూపాలి. ఉదాహరణకు 1960 లో కార్మికులకు అందుబాటులో వున్నవి కేవలం నూలు బట్టలు మాత్రమేయీనాడు కృతిమ దారాల బట్టలు అందుబాటులో వున్నాయి. కార్మికులలో ఏ భాగం, ఎంత మేరకు యీ కొత్త వస్తువులను వినియోగిస్తున్నారో గూడా ఆ సూచీలో ప్రదర్శితం కావాలి. అలాగే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే పిల్లల చదువుకు ఆధారం. యీనాడు ఇంగ్లీష మీడియం ప్రైవేట్ స్కూళ్లు వచ్చాయి. ఒకనాడు సిటీబస్‌లు లేక రిక్షాలు రవాణా సాధనాలు. యీనాడు ఆటోలు, స్వంత మోపేడు లేదా స్కూటర్లు రవాణాకు (కార్మికవర్గంలో అతి కొద్ది భాగమే అయినా) వాడుకుంటున్నారు. ఇదీ మార్పే. ఆహార వస్తువులలో ఫాస్ట్‌ఫుడ్స్ వచ్చాయి. యీ మార్పు కార్మికులలో ఏ భాగానికి ఏ మేరకు సోకింది? ఇవన్నీ జీవన ప్రమాణాల సూచీలో ప్రతిబింబించాలి.

ఆదాయాలు, అభిరుచి, వాడే వస్తు సంఖ్య, వస్తు గుణం, వాడుకునే వివిధ రకాల సేవల వంటి వాటిలో వచ్చే మార్పులన్నీ సూచీలో మార్పులుగా ప్రదర్శితమైనప్పుడే అది జీవన ప్రమాణాల సూచీ అవుతుంది. కార్మికుల జీవితాన్ని ఏదో ఒక మేరకు అద్దం పట్టి చూపుతుంది. కాని అలా జీవన ప్రమాణాల సూచీని భారత దేశంలో తయారు చేయడంలేదు. మనకు వినిమయ ధరల సూచీ మాత్రమే తయారు చేస్తున్నారు. అంటే 1958-59 లో కార్మికులు ఎలాంటి జీవితం అనుభవిస్తున్నారో, 1987 లో గూడా 30 సంవత్సరాల తర్వాత గూడ అదే జీవితం అనుభవిస్తున్నారని ఈ సూచీ తెలుపుతుంది. 30 సంవత్సరాలు దేశ ఆర్థిక, సామాజిక జీవితాలలో వచ్చిన మార్పులు కార్మికవర్గం దరిదాపులకు చేర లేదని యీ సూచీ తయారీదారుల అభిప్రాయం.

యీ వైఖరే ప్రధానంగా కార్మికవర్గ జీవన ప్రమాణాలలో మార్పులను నిరాకరించి, వారి జీవన విధానం స్థాణువులా వుందనే భావనతోనే నిజ జీవితపు మార్పులను దాచి పెద్ద దగాకోరుతనానికి పూనుకుంటున్నది.

ప్రధానమైన యీ లోపాన్ని దృష్టిలో వుంచుకుంటూనే మనకు లభిస్తున్న వినిమయ ధరల సూచీ ఎలా తయారుచేస్తారో గమనిద్దాం.

వినిమయ ధరల సూచీ తయారుచేయడంలో ఐదు చర్యలు ఇమిడి వున్నాయి.

కార్మిక వర్గం తన ఆదాయాన్ని ఎలా ఖర్చు పెడుతున్నది అనే విచారణతో ఇది ప్రారంభమౌతుంది. దీనినే ఫామిలీ బడ్జెట్ విచారణ అంటారు. ఇలాంటి విచారణకు కార్మికవర్గం కేంద్రీకృతమై వుండే కొన్ని కేంద్రాలను ఎంపిక చేస్తారు. మన రాష్ట్రంలో గూడూరు, గుంటూరు, హైద్రాబాద్, విశాఖ, వరంగల్ కొత్తగూడెంలను ఇలాంటి కేంద్రాలుగా నిర్ణయించారు.

ఈ కేంద్రాలలో కొన్ని నమూనా కార్మిక కుటుంబాలను ఎన్నిక చేస్తారు. అతి తక్కువ వేతనాలు పొందేవారి కుటుంబాలు కొన్ని, ఒక మోస్తరు జీతాలు తెచ్చుకునే కుటుంబాలు కొన్నిటిని కలిపి మొత్తం నమూనా కుటుంబాలను ఎంపిక చేస్తారు. అలా ఎంపిక చేయడంలోనే ప్రారంభమౌతుంది దగా! నిజానికి 1958 59 తో పోల్చిచూస్తే సాంపిల్ సైజు తగ్గినట్లేనని సీల్ కమిటీయే (పేజి 17) ఆమోదించింది. అంతేగాదు ఒకానొక కేంద్రంలో సాంపిల్‌గా ఎన్నికైన కుటుంబాల ఆదాయాలను కలిపి సరాసరి ఆదాయం తయారు చేస్తారు. కుటుంబ ఆదాయం తగ్గే కొద్దీ ఎక్కువ భాగం ఆహారాదులకు ఖర్చు పెడ్తారు. ఆదాయం పెరిగే కొద్దీ ఆహారాదులకు పెట్టే ఖర్చు శాతం తగ్గుతుంది. ఆదాయాలను సరాసరి చేసేటప్పుడు ఎక్కువ ఆదాయాలు వచ్చే కుటుంబాలను కలిపితే సరాసరి ఆదాయం బాగా పెరుగుతుంది. నిత్యం మార్పులు చెందే, ధరలు పెరిగే ఆహార ధాన్యాల ధరలు వెయిట్ తగ్గుతుంది. అంటే ఈ రంగంలో పెరిగే ధరలు సూచీలో సరిగా వ్యక్తం కావు.

ఉదాహరణకు 1971 సర్వేలో బొంబాయి కార్మికుల సరాసరి ఆదాయం రు 440 గా పేర్కొన్నారు. కాని ఆనాటికి బొంబాయిలో ఆదాయపు రేంజి 150-300 ల మధ్య వుంటుందని ట్రేడ్ యూనియన్ల వాదన. అలాగే ఢిల్లీ సరాసరి ఆదాయం రు 296 గా ఆనాటి సర్వే పేర్కొంది. కాని ఢిల్లీ ప్రభుత్వం పరిశీలన ప్రకారం 42 శాతం కార్మికుల ఆదాయం 300 లోపు. సరాసరికి ఎక్కువ ఆదాయల కుటుంబాలు ఎక్కువగా కలశాయనేందుకు ఇది చిహ్నం.

మన రాష్ట్రాన్నే పరిశీలిద్దాం. 1960 నుండి "82 వరకు జరిగిన 22 సంవత్సరాలలో ధరలు విపరీతంగా పెరిగాయి. దానికనుగుణ్యంగా జీతాలు పెరగ లేదని జగమెరిగిన సత్యం. ధరల పెరుగుదలతో ముడిపెట్టి డి.ఏ. యివ్వడం 1962-67 ల మధ్యనే వచ్చింది. ఈ నాటికి అలాముడి పెట్టినచోట గూడా అన్నివర్గాలకు పూర్తి పరిహారం రావడంలేదని ట్రేడ్ యూనియన్ ఉద్యమం ఆందోళన చేస్తుంది. అంతేగాక అసంఘటిత కార్మికులకు అసలు డి.ఏ. లేనేలేదు ప్రైవేట్ పరిశ్రమలలో ఈ పరిహారం వివిధ రూపాలలో వుంది. అక్కడ పూర్తి పరిహారం రావడం లేదు.

వీటన్నిటినీ బట్టి చూస్తే 1960 తో, ఆతరువాత పెరిగిన ధరలతో చూస్తే కార్మికకుటుంబాల సరాసరి ఆదాయం తగ్గి

జీవితాన్ని ప్రతిబింబించని సర్వే

వుండాలని మనం భావిస్తాం కాని 1980 సర్వే ఫలితాలు ఏమిటో గమనించండి.

కేంద్రం	1982 సంవత్సరం సరాసరి ధరల సూచీ	పాయింటుకు 1 30లు పరిహారం వస్తే పెరిగే జీతం	1982 సర్వే ప్రకారం పెరిగిన జీతం
గూడూరు	457	464.10	299.52
గుంటూరు	508	530.40	410.58
హైద్రాబాద్	482	496.60	693.79

పై వివరాలను బట్టి పూర్తి పరిహారం వున్న కుటుంబాలను ఎక్కువ కలిపి, అసలు పరిహారం లేని కుటుంబాలను, పాక్షిక పరిహారం వచ్చే కుటుంబాలను బాగా తగ్గించారని అర్థమౌతోంది. హైదరాబాద్ విషయం మరీ విడ్డూరం. హైద్రాబాద్‌లో పెరిగిన కార్మికవర్గంలో అత్యధిక కార్మికులు చిన్న పరిశ్రమలలో. వారి పరిహారం సంగతి ఎలా వుందో మనకు తెలుసు. అయినా అన్ని కుటుంబాలకు పూర్తి ఫలహారం వచ్చినా పెరగగల ఆదాయం రు 496.60 అయితే పెరిగిందిగా సర్వే చూపింది రు. 693.79 అంటే 1960 కన్నా జీతాలు బాగా పెరిగాయని భావం. ఇది వాస్తవమేనా ؛

దీనిని బట్టి సర్వే ఎలా జరిగిందీ మనకు తెలుస్తుంది.

కుటుంబాలను ఎంపిక చేసిన తరువాత ఏడాదిపాటు ఆ కుటుంబాలు వివిధ అంశాలమీద ఎంతెంత, ఖర్చు చేస్తారో వివరంగా పరిశీలిస్తారు. ఈ ఖర్చును ప్రధానంగా

1. ఆహారం	బియ్యం, గోధుమ, పప్పు ధాన్యాలు, పాలు' మాంసం, చేపలు, పోపు సామాను, నూనె మొదలైనవి.
2. వంట చెరకు లైటు	కిరసనాయిల్, కట్టెలు, బొగ్గు, అగ్గిపెట్టెలు, విద్యుత్, గ్యాస్ వంటిది.
3. బట్టలు, చెప్పులు	ధోవతులు, చీరెలు, చొక్కా గుడ్డ, డ్రాయర్లు బనియన్లు, పడక బట్టలు, వూలు బట్టలు, చెప్పులు, బూట్లు మొదలైనవి.
4. నివాసం	అద్దె చెల్లింపు
5. పాన్, సుపారీ	పాన్, సుపారీ, పొగాకు, ఇతర మాదక ద్రవ్యాలు.
6. మిగతా చిల్లర అంశాలు	సోపులు, తలచమురు, మంగలి, చాకలి చార్జీల బస్ చార్జీలు, డాక్టర్ ఖర్చులు, విద్య వార్తా పత్రికలు మొదలైనవి.

పై ఆరు గ్రూపులుగా ఖర్చును విభజించి ఏడాదిలో ఖర్చును గమనిస్తారు. ఆఖర్చును సరాసరి చేసి సరాసరి బడ్జెట్‌ను తయారు చేస్తారు. ఆసరాసరి బడ్జెట్‌లో ఏఏ అంశానికి ఎంత ఖర్చు చేశారో పరిశీలించి, ఆ పరిశీలనను శాతంగా మారుస్తారు. ఖర్చు వివిధ అంశాలను కలిపినట్లయితే నూరుగా తయారుచేస్తారు.

ఇలా వాడే వివిధ వస్తువులను బాస్కెట్ అంటారు. ఆ బాస్కెట్‌లో ఏది ఏమోతాదులో వాడతారో 100కు కుదించగా వచ్చే అంకెలను "వెయిట్" అంటారు.

ఉదాహరణకు పారిశ్రామిక కార్మికుల అఖిలభారత ధరల సూచీలో ఈక్రింది వెయిటేటి రూపొందించారు.

వివరం	1960 లో	1982 లో
1 ఆహారం	60.92	57.00
2. పాన్, సుపారీ	4.79	3.15
3. వంటచెరుకు	577	6.28
4. నివాసం	6.[illegible]6	8.67
5. బట్టలు	8.54	8.54
6. మిసిలేనియస్	13.72	16.36
	100	100

సర్వే జరిగిన సంవత్సరాన్ని 'బేస్' సంవత్సరంగా తీసుకుంటారు. ఆ ఏటి ధరల ననుసరించి, ఆ తరువాత ధరలలో వచ్చే మార్పుల ననుసరించి వివిధ బాస్కెట్లలో మార్పులుచేస్తారు.

ఉదాహరణ ఒకటి చూద్దాం. ధరలు తీసుకోవలసిన మార్కెట్లను నిర్ణయిస్తారు. షాపులను పేర్కొంటారు. వారానికి ఒకసారి ధరలు సమీకరిస్తారు. వాటిని సరాసరి చేసారు.

బియ్యం సరాసరి ధర అనుకోండి. ఈక్రింది విధంగా తయారౌతుంది.

సరాసరి బియ్యంధర
(వివిధ రకాలు పేర్కొంటారు)

	మార్కెట్—I		మార్కెట్—II		సరాసరి
	షాపు-1	షాపు-2	షాపు 1	షాపు-2	
ఒకటవ వారం	4.25	4.30	4.30	4.25	4.27
రెండవ వారం	4.30	4.35	4.30	4.30	4 31
మూడవ వారం	4.25	4.35	4.35	4.30	4.31
నాల్గవ వారం	4 40	4.40	43.5	4.35	4.37
నెల సరాసరి (మాసం అన్ని మార్కెట్లు, షాపులు)					4.32

బేస్ సంవత్సరంలో అదే బియ్యం 1.30 అనుకోండి. ప్రస్తుత మాసంలో పెరుగుదల (4.32 - 130)= 3.32. దీనిని 100తో పెంచితే 332 వస్తుంది. ఆ నెలలో బియ్యం ఇండెక్సు లేదా ఆహారధాన్యాల ఇండెక్స్ ఇదన్నమాట.

ఈ విధంగా ఆరు గ్రూపులకు ఇండెక్స్ తయారు చేస్తారు. దానిని ఆ గ్రూపు వెయిట్‌తో పెంచుతారు. 6 గ్రూపులకు వచ్చిన మొత్తాలను కూడి నూరుతో భాగిస్తారు. దానిని ఆనెల ధరల సూచీగా పేర్కొంటారు.

పై అంశాలను పరిశీలిస్తే బాస్కెట్, వాటి వెయిట్ నిర్ణయించిన తరువాత మార్కెట్లను, షాపులను, శాంపిల్స్‌ను, నిర్ణ

85లో, 200పాయింట్లకోత

యించడం వాటిని సేకరించే యంత్రాంగాన్ని నిర్ణయించడం కీలకం.

కార్మికులు ఎక్కువమంది ఎక్కడైతే వస్తువులు కొంటారో ఆ మార్కెట్‌ను నిర్ణయించడం అవసరం. కాని నిర్ణయించిన మార్కెట్లు చూడండి. హైదరాబాద్‌లో కార్మికులు ఊరి అంచులకు చేరుతున్నారు. అలాంటి దూరపు ప్రాంతాలలో సహజంగానే ధరలు ఎక్కువుంటాయి. కాని హైద్రాబాద్‌లో ధరలను మోండా, నారాయణగూడా-చిక్కడపల్లి, సనత్‌నగర్ మార్కెట్లలో సేకరిస్తారట !

ఈ సేకరణ జరిపే యంత్రాంగంలో కార్మికులకు ఎలాంటి పాత్రా లేదు. బేసిక్ సంవత్సరంగా తీసుకున్న సంవత్సరంలో ఒక నాణ్యతగల వస్తువులను కార్మికులు కొనుగోలు చేసారని భావిస్తారు. కాని లాభాల వేటలో వస్తువుల నాణ్యత తరిగిపోతుంటుంది. అలాగే కొన్ని రకాల వస్తువులు ఉత్పత్తి మానేస్తారు. అలాంటప్పుడు ఒకనాడు ఎన్నుకున్న వస్తువుల నాణ్యత తరిగినప్పుడు దానికి సరి సమానమైన నాణ్యతగలిగిన వస్తువులనో, అలాంటివి లభ్యం కానప్పుడు ఇంకొంత ఎక్కువ నాణ్యతగల వాటిని కార్మికులు ఎన్నుకుంటారు. అలాగే నిర్ణయించిన వస్తువు మార్కెట్లో లభ్యం కానప్పుడు ప్రత్యామ్నాయం చూచుకోవాలి. ఈ రెండు సందార్భాలలోనూ కార్మికులు సూచీలో కేటాయించిన దామాషా కన్నా ఎక్కువ చెల్లించాల్సి వుంటుంది. అలాంటి మార్పుల ఎప్పటికప్పుడు పరిగణనలోకి తీసుకోవాలని ఐ.ఎల్.ఓ చెప్పింది. అయినా భారత ధరల సూచీ తయారీలో అలాంటి మార్పులకు అవకాశం లేదు.

ఇంటి అద్దె, రవాణా మొదలైన విషయాలలో ఎన్నో మార్పులు వచ్చాయి. ఎంతో ఖర్చు పెరుగుతున్నది. అయినా ఈ వన్నీ ధరల సూచీలో దర్శనమివ్వవు.

ఒక్కసారి పై పట్టికను గమనించండి పాన్ సుపారీల వాడకం తగ్గిందా? వంట చెరుకులు, నివాసాలకు పెరిగిన ఖర్చులను పెరిగిన దామాషా సరిగా ప్రతిబింబిస్తున్నదా? బట్టల వాడకంలో ధరల పెరుగుదల కృత్రిమ దారాల బట్టలవాడకం ఇందులో కనపడుతున్నదా? రవాణా చార్జీలు మిసిలేని యస్ గ్రూప్‌లో వుంది. రవాణాకు వెచ్చించే ఖర్చుకు అందులో చూపిన పెరుగుదల సరిపోతుందా?

ఆహారానికి దామాషా తగ్గిపోయిందంటే అర్థమేమిటి ?

పై విషయాలన్నీ పరిశీలిస్తే కార్మికులకు రావలసిన కరువు బత్తెం తగ్గించి, మేనేజిమెంట్లకు లాభాలు గడించే కుట్రతప్ప కొత్త వినిమయ ధరలకు అర్థమేదీ లేదని స్పష్టమౌతున్నది.

ఈ అంశాన్ని వివరించేందుకు స్పష్టమైన ఉదాహరణను గమనించండి.

1960; 1982 ప్రాతిపదికలపై ధరల పెరుగుదల శాతం 1983లో ఎలావ్యక్తమౌతుందో పరిశీలించండి.

	1960 ప్రాతిపదిక	1980 ప్రాతిపదిక
	పెరుగుదల	శాతం
హైద్రాబాద్	13	9
సిల్చార్	13	10
జోర్హాట్	25	13
రంగపర	19	17
జంషెడ్‌పూర్	15	12
నౌమండీ	8	6
జమాల్‌పూర్	8	7
అహమ్మదాబాద్	12	10
భావనగర్	12	8
శ్రీనగర్	11	9
బెంగుళూరు	14	11
అల్వే	18	12
మాండకయాం	18	10
కూనూరు	29	23

ఇలా అనేక కేంద్రాలలో తేడాలున్నాయి.

అలాగే 1960 బేస్ పాయింట్లను 4.72 తో హెచ్చవేస్తే 1982 బేస్ పాయింట్లు వస్తాయి. 1960 పునాది అయితే ఎన్ని పాయింట్లు పెరుగుతాయో, అదే 1982 పునాది అయితే (1960 ప్రాతిపదికకు మారిస్తే) ఎంత పెరుగుతాయో వాటిమధ్య తేడా ఎంతో ఒకసారి పరిశీలించండి. 1983 ప్రాతిపదిక అయితే కార్మికుడు ఎలా కొల్లబోతాడో అర్థమౌతుంది.

నెల	1982=100గా	1960=100గా	1982ను 1960కి మారిస్తే Col 2×4.75	తేడా
1982 సూచీ సరాసరి	100	475	మార్పిడి 4.75	
(1)	(2)	(3)	(4)	
19ు5				
జనవరి	119	588	565	23
ఫిబ్రవరి	119	585	565	20
మార్చి	120	586	570	16
ఏప్రిల్	122	594	579	15
మే	123	600	584	14
జూన్	124	606	589	17
జూలై	126	615	598	17
ఆగస్టు	126	618	598	20
సెప్టెంబరు	126	619	598	21
అక్టోబరు	127	625	603	22
నవంబరు	128	630	608	22
డిసెంబరు	128	630	608	22

పై పట్టికను చూస్తే కార్మికుడు ప్రతి నెలలోనూ కనీసం 14 పాయింట్లు, గరిష్టంగా 23 పాయింట్లు 1985లో కోల్పోతారు.

జాయింట్ స్టాఫ్ కౌన్సిలును సక్రమంగా ఏర్పర్చాలి

ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసుల జాయింట్ స్టాఫ్ కౌన్సిలు 1981 మేలో ఏర్పడింది. దానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చైర్మన్.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వం-ఉద్యోగుల మధ్య సంబంధాలు కలిగించుట జాయింట్‌స్టాఫ్ కౌన్సిలు లక్ష్యాలుగా వుండాలి.

దీని నిర్మాణం కనీస సంఖ్య 16 గరిష్టం 32 గా నిర్ణయించబడి ప్రభుత్వ పక్షాన సగంమంది ఉద్యోగుల పక్షాన గుర్తింపబడిన అసోసియేషన్ల నుండి సగం మంది అని నిబంధనలు యేర్పర్చారు. ప్రభుత్వపక్షంగా తన ఆఫీసర్లను రెవిన్యూ, మెడికల్, పబ్లిక్ వర్క్సు, వ్యవసాయం, విద్య, డిపార్టుమెంటులు మరియు సచివాలయం నుండి 8 మందిని ప్రభుత్వం ప్రతినిధులుగా నియమించింది.

ఉద్యోగుల పక్షాన ఎ.పి.యన్.జి, వోల ఎసోసియేషన్, తెలంగాణా ఎన్.జి. వోల యూనియన్, ఎ.పి. సెక్రటేరియట్ అసోసియేషన, ఎ.పి. గవర్నమెంటు 4 వ తరగతి ఉద్యోగుల అసోసియేషన్, స్టేట్ టీచర్సు యూనియన్‌ల ప్రతినిధులు 8 మంది వున్నారు. గత 26 సంవత్సరాలు పరిపాలనా వ్యవస్థలో వచ్చిన అనేక మార్పులు పలుశాఖల ఏర్పాటు, ఉద్యోగుల సంఖ్య పెరుగదల జరిగినప్పటికి జె.యస్.సి. అలాగే కొనసాగింది. అలాగే మధ్య కాలంలో సచివాలయం కంటూ ఒకటి, ఉపాధ్యాయులకంటూ ఒకటి జె.యస్.సి. లోబడి మరోరెండు ఉపసంఘాలు గూడా యేర్పర్చబడ్డాయి.

ఈ జె.యస్.సి లు సక్రమంగా పని చేయుటగాని, ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ప్రయోజనాలు నెరవేర్చుటగాని, ప్రభుత్వం-ఉద్యోగుల మధ్య ఆరోగ్యకర సంబంధాలుండుటగాని ఆశించినట్లుగా జరుగలేదు. దీనికి కారణం ప్రభుత్వ ప్రతినిధులు మాత్రమేగాక, ఉద్యోగుల ప్రతినిధులు గూడా సవ్యంగా వ్యవహరించక పోవడం.

జె.యస్ సి.లు ప్రాతినిద్యంతో తృప్తి గుర్తింపు సంఘాలుగా ప్రయోజనాలను ఆశించటంతో సరిపెట్టుకున్నారే తప్ప మొత్తం ఉద్యోగుల ప్రయోజనాలు, సమస్యల పరిష్కారం కొరకు జె.యస్.సి. వేదికగా ఉపయోగించటంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు విఫలమయ్యారు.

తమ అసోసియేషన్లను, సంఘాలను నడపటంలో అత్యధిక సభ్యుల ప్రయోజనాల కొరకు కృషి చేయటంలో విఫలమైనందున ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అసంతృప్తులకు గురై అనేక అసోసియేషన్లగా, సంఘాలుగా, యూనియన్లుగా యేర్పడ్డారు. పలు కేటగరీ యూనియన్లు యేర్పడ్డాయి. సచివాలయంలో గూడా అదే పరిస్థితి ఈ విధంగా మొత్తం ఉద్యోగులలో అత్యధికమంది వేరు వేరు అసోసియేషన్లు, యూనియన్లుగా, ఏర్పడ్డారు.

ప్రభుత్వ గుర్తింపు పొందిన అసోసియేషన్ల సంఖ్య పెరిగి పెరిగి నేటికి 87 దాకా ఆ సంఖ్య వుంది. ఉద్యోగులలో ఉపాధ్యాయులలో తగిన సంఖ్యా బలం లేకపోయినా ప్రభుత్వ గుర్తింపు గలిగిన అనేక సంఘాలు వీటిలో ఉన్నాయి. కొన్ని అయితే కేవలం కాగితంమీద వున్నవంటే అతిశయోక్తి కాదు. గణనీయమైన సంఖ్యా బలం గలిగిన సంఘాలు, రిప్రజంటేషన్లు ఆందోళనలు, ఉద్యమాలు, పోరాటాలు సాగించిన, సాగిస్తున్న సంఘాలు అనేకం యీ గుర్తింపులయిలేవు. అంటే ప్రభుత్వ గుర్తింపు ఎంతలోప భూయిష్టంగా వుందో తెలుస్తుంది. ప్రజాస్వామిక సూత్రాల పాటింపు, సూత్రబద్ధంగా గుర్తింపు జరుగలేదనేది తేటతెల్లం. ఉదా: రాష్ట్రిమంతటా ఉపాధ్యాయుల మన్ననలను పొంది 50 వేల సభ్యత్వం గలిగిన ఉపాధ్యాయుల ప్రయోజనాలకై శక్తివంచన లేకుండా కృషిచేస్తున్న ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌కు గుర్తింపులేదంటే హాస్యాస్పదంగా వుంది. అంతేకాదు ప్రభుత్వ సర్వీసులనేక వాటిలో ముఖ్యంగా ఆర్.అండ్ బి, ఇరిగేషన్, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల క్రింద వర్క్ చార్జిడ్ ఎంప్లాయిస్ యూనియన్‌లు. పబ్లిక్ హెల్తు, నాన్‌పబ్లిక్ హెల్తు

వర్కర్సు, ఉద్యోగుల ఫెడరేషన్ బలమైన సంఘాలు అనేక సంవత్సరాలుగా పని చేస్తున్నాయి. కాని జె.యస్.సి. లో స్థానం లేదు అంటే జె.యస్.సి అందరికి ప్రాతినిధ్యంగలదికాదనేది చెప్పకతప్పదు.

ఇటీవల కొన్ని ఎసోసియేషన్లు తరపున కొందరు జె.యస్ సి పునర్నిర్మాణం జరుగాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. వారి విజ్ఞప్తి సమంజసమే. అయితే యిది కొందరికి జె.యస్.సి లో స్థానంకొరకు ఆరాటంగా వుండ కూడదు. జె.యస్ సి. నిర్మాణం, పునర్నిర్మాణం ఉద్యోగులందరి ప్రయోజన కొరకు పనిజేసే వేదికగాను, ఆయేర్పాటు సూత్రబద్ధంగాను ప్రజాస్వామిక పద్ధతులపై గణనీయమైన సంఖ్యా బలం గలిగిన అందరితో కూడినదిగాను యేర్పడాలి. ప్రభుత్వం జె.యస్.సి. పునర్నిర్మాణం కొరకు ముగ్గురు ఆఫీసర్స్‌తో కమిటీని వేయటం, ఆయా అసోసియేషన్ల సంఖ్యాబలం కోరటం పునర్నిర్మాణానికి సూచనలు కోరటం జరిగింది. ఇది ఏదోపైపై వ్యవహారంగా గాక సక్రమ పద్ధతిలో జరుగాలి. ఇప్పుడు గుర్తింపు పేరుతో వున్న అసోసియేషన్లు. సంఘాలు వాస్తవంగా అస్థిత్వంలోవున్నాయా? వాటికి ఉద్యోగులలో సంఖ్యాబలంఎంత? గుర్తింపు అనేది ఎలా పొందారు! బలమైన కొన్ని సంఘాలకు గుర్తింపు ఎందుకు లేదు? రిజిష్టర్డు యూనియన్లు, గణనీయమైన సంఖ్యాబలం గలిగిన సంఘాలు గుర్తింపుపొంది లేవు. వాటికి అవకాశం యివ్వాలి. జె.యస్.సి. పునర్నిర్మాణంలో అందరి అభిప్రాయాలు ప్రభుత్వం తీసుకొని సూత్రబద్ధంగా ప్రజాస్వామిక పద్ధతుల్లో అవకాశం కలిగించి సక్రమమైన విధంగా యేర్పాటుకు పూనుకోవాలి.

ప్రజానుకూల బడ్జెటు అంటే అదిగో అలా వుండాలి!

పశ్చిమ బెంగాలు శాసన సభలో ఆర్థిక మంత్రి 1987-1988 సంవత్సరపు బడ్జెటు ప్రవేశ పెట్టారు. ఇది అనేక విధాలుగా విశిష్టత గలది. వనరుల సేకరణ 92 కోట్ల రూపాయల వరకు వుంటుంది. అంటే ప్రజాభివృద్ధి పనుల కోసం వనరుల సేకరణకై ఎంతటి ప్రాధాన్యత యివ్వబడిందో అర్థమవుతుంది.

పంచాయతీలు మునిసిపాలిటీ లాంటి స్థానిక ప్రభుత్వ సంస్థలకు బడ్జెటులో పెద్ద బాధ్యత అప్పగించబడింది. బడ్జెటులో ఎక్కువ భాగం ఖర్చు చేసే బాధ్యత ఈ సంస్థలదేనని ఆర్థికమంత్రి నొక్కి చెప్పారు.

వసూలు చేసే పన్నుల మొత్తంలో సగం అభివృద్ధి పనులకు, నిర్వహణ కార్య కలాపాలకు గాను స్థానిక స్వపరిపాలనా సంస్థలకు అందుతుంది. ప్రణాళికా బడ్జెట్టు మొత్తం 862 కోట్ల రూపాయల్లోను 60 శాతం జిల్లాలలో అభివృద్ధి కార్యక్రమాలకై వినియోగించబడుతుంది.

మొట్టమొదటి సారిగా పట్టణ ప్రాంతాల అభివృద్ధిని ఉత్పత్తితో ముడి పెట్టడం జరిగింది. మంచినీటి సమస్యగల గ్రామాలు వుండనే వుండవు.

ఇకపోతే రెండు లక్షల రూపాయల కంటె తక్కువ వ్యాపారం గల చిన్న వ్యాపారస్తుల టర్నోవర్ టాక్స్ నుండి మినహాయించారు.

ఇపుడు నడుస్తున్న ప్రాజెక్టులలోను, ముందు చేబట్టబోయే ప్రాజెక్టులలోను అదనంగా 4½ లక్షలమందికి ఉద్యోగాలు లభిస్తాయి.

పునర్వ్యవస్థీకరించటం ద్వారా స్వయం వుపాధి కల్పన స్కీముల ద్వారాను అదనంగా 50 వేలమందికి ఉద్యోగవసతి కల్పించబడుతుంది. ఈ క్రమంలో స్థానిక సంస్థలకు నేరుగా సంబంధం కల్పించబడుతుంది.

కొత్త ఉపాధి కల్పనా స్కీము క్రింద నిరుద్యోగులకు అప్పులు ముట్టేటంత వరకూ వారి పేర్లు రిజిస్టరులో కొట్టివేయబడవు.

సైకిళ్ళమీద, సైకిలు ట్యూబులమీద, పన్ను 6 శాతం నుండి 4 శాతానికి తగ్గించబడింది. మిఠాయిలపై పన్ను వుండదు. అందుకనే ఆర్థికమంత్రి పత్రికా విలేకరుల సమావేశంలో ఒక విషయం స్పష్టంచేశారు. కేంద్రప్రభుత్వ విధానానికి ప్రత్యామ్నాయ విధానంతో తమవామపక్ష ఫ్రంటు ప్రభుత్వం ధైర్యంగా ముందుకు సాగిపోతోందని ప్రకటించాడు. ఈ వైఖరే తమరాష్ట్ర బడ్జెటులో ప్రతిబింబిస్తుందన్నారు. సాగుభూమిని సక్రమంగా ఉపయోగిస్తామనీ' చిన్న నీటివనరులకు ప్రాధాన్యత నిస్తామని కీలకపరిశ్రమల్లోను చిన్న పరిశ్రమల్లోను అభివృద్ధిని త్వరితం చేస్తామనీ చెప్పాడు.

కేంద్రప్రభుత్వం కల్పించిన అనేక పరిమితులకు లోబడిపనిచేయవలసి వున్నందున ఇపుడున్న పన్నుల విధానాన్ని పునర్నిర్మాయించటం ద్వారాను, పన్నువసూళ్ళను మెరుగుపరచటం ద్వారాను ప్రజానుకూలంగా అభివృద్ధి పనులను చేపట్టటం ద్వారాను ప్రజలకు సహాయం చేస్తామని చెప్పారు.

సంవత్సరం చివరకు తేలేదేమిటయ్యా అంటే కేంద్ర లోటు బడ్జెటుమిగులుబాపుం దని కేంద్రప్రభుత్వ బడ్జెటుతో పోల్చి చూసినవారికి ఘనంగాకొట్టొచ్చినట్లు కనబడుతుంది. భారాలను... ప్రజలపై మోపిన పన్నుల భారాలను కేంద్రప్రభుత్వ బడ్జెటుతో పోల్చి చూడండి; తేడా తెలుస్తుంది

అదే వామపక్ష ప్రభుత్వ ప్రయోగం లోని కొత్తదనం!

ప్రతి ఏటా పెరుగుతున్న యంత్రాల దిగుమతి

యంత్ర నిర్మాణ పరిశ్రమ మనదేశంలో అభివృద్ధి అయింది. అయినా యంత్రాల దిగుమతి ఎలా పెరుగుతోందో చూడండి. రాజీవ్ గాంధీ గారి "నూతన" ఆర్థిక విధానంతో దేశీయ యంత్ర ఉత్పాదన పరిశ్రమ దెబ్బతింటున్నది.

1978	189 67	కోట్లు
1979	250.09	"
1980	401.62	"
1981	396.62	"
1982	501 82	"
1983	606 95	"
1984	713.47	"
1985	747 03	"
1986	1110 00	"

1987 మార్చి నెలలో కాపిటల్ గూడ్సు కమిటీ రు. 224 26 కోట్ల దిగుమతులకు అనుమతిచ్చింది. గత సంవత్సరపు అనుమతితో పోలిస్తే ఇది 193.1 శాతం ఎక్కువ.

రానున్న నెలల్లో

—సెప్టెంబరు 7-13ల మధ్య రైతుల వ్యవసాయ కార్మికుల దేశవ్యాపిత పికెటింగులు

—ఆగష్టులో ఆంధ్ర ప్రదేశ్‌లో జిల్లా కలెక్టర్ల ఆఫీసు ఎదుట వ్యవసాయ కార్మికుల ధర్నాలు

—ఆగష్టు 3న NCC పిలుపుపై కార్మికుల సత్యాగ్రహాలు

పబ్లిక్ సెక్టారులో జూన్ 21న ఒకరోజు సమ్మె

KLV01A213

KARMIKA LOKAM Regd. No H/SD-139

కార్మికుల పాలిటి నరకం అమెరికా

అమెరికా - ఆదాయ స్వర్గం [illegible]ందరి దృష్టిలో. ప్రపంచమంతటా [illegible]యుధాలతో అది సృష్టించే నరకం సంగతి ఆలా వుంచుదాం. ఆ దేశంలోనే కార్మికుల జీవితంలో వస్తున్న మార్పులు గమనించండి.

1987 మొదటి మూడు నెలలలో అక్కడ ఎదురైన ప్రతిమూడు ఉద్యోగాలలో రెండు అతి తక్కువ జీతాలు వచ్చే రంగంలో తలెత్తుతున్నాయి. అదే సమయంలో ఎక్కువ జీతాలు వచ్చే ఉద్యోగాల ఉద్వాసన కొనసాగుతూనే వుంది. ఇది ఉత్పాదనరంగంలో ప్రధానంగా కనిపిస్తున్నది. 1986 డిసెంబరు నుండి 87 మార్చి వరకు కొత్తగా ఏర్పడిన ఉద్యోగాలలో 94 శాతం సర్వీసు రంగంలోనే ఏర్పడ్డాయి. ఈ రంగంలో ఏర్పడిన ఉద్యోగాలలో 72 శాతం (మొత్తం ఏర్పడిన ఉద్యోగాలలో 68 శాతం) అతి తక్కువ జీతం వచ్చే రెండు కేటగిరీలలోనే ఏర్పడ్డాయి. చిల్లర అమ్మకాలు, ఆరోగ్యం, వ్యాపార [illegible] సర్వీసు రంగంలో ఉద్యోగాలు తలెత్తిన రంగాలు.

ఈ రంగాలలో కార్మికులకు ఏడాది పొడుగూనా పనిలభ్యమౌతుందని చెప్పలేరు. అలా ఏడాదిపాటూ దొరికితే వారికి లభ్యమయ్యే సరాసరి సంవత్సర వేతనం 9060 డాలర్లు

నలుగురు వుండే కుటుంబానికి ఏడాదికి 10,990 డాలర్లకన్నా తక్కువ ఆదాయం వస్తే అమెరికాలో వారిని దరిద్రులుగా పరిగణిస్తారు. [illegible] ఉద్యోగులకు దరిద్ర రేఖకన్నా [illegible] డాలర్లు తక్కువ జీతం [illegible] పొందే [illegible] ఉద్యోగంలో అడుగు [illegible] నిరుద్యోగులకు ఇచ్చే సహా[illegible]ంది.

ఉత్పాదనా రంగంలో మంచి జీతాలు వచ్చే ఉద్యోగాలు కనుమరుగౌతున్నాయి. ఈ దశాబ్దంలో అలాంటి 20 లక్షల ఉద్యోగాలు తగ్గిపోయాయి. అంటే మొత్తం ఉత్పత్తి రంగంలో ఆ కేటగిరీలో 20శాతం తగ్గిపోయాయి. ఉత్పాదనా రంగంలో వారానికి సరాసరి వేతనం 403 డాలర్లు. సర్వీసు రంగం కన్నా ఇది రెట్టింపు.

అమెరికాలో ఉద్యోగ రంగం పటం ఎలా మారుతుందో చూడండి.

ఉత్పత్తి - సర్వీసు రంగాలలో

సంవత్సరం	వేతనాల తేడా (డాలర్లు) ఉత్పత్తి-సర్వీసు		ఉద్యోగ వసతుల తేడా ఉత్పత్తి-సర్వీస్ (వేలలో)	
1962	100	50	16 500	900
1972	150	75	19,000	10500
1982	325	160	18,500	15000
1987 మార్చి	400	170	19,000	18750

సర్వీసు రంగంలో జీతాల నిష్పత్తి తగ్గుతోంది. అదే రంగంలో ఉద్యోగాల నిష్పత్తి పెరుగుతోంది అంటే మొత్తం కార్మికవర్గానికి వచ్చే ఆదాయాలు తరిగిపోతున్నాయి.

[బిజినెస్ ఇండియా ఆధారంగా]

పారిశ్రామిక కార్మికుల వినిమయ ధరల సూచీ

	1987 మార్చి	1987 ఏప్రిల్
ఆలిండియా	686	—
గూడూరు	568	[illegible]54
గుంటూరు	744	795
హైదరాబాద్	693	705
కొత్తగూడెం	477	N.A

రాష్ట్ర సిరీస్ 1971 100 పాయింట్ల ప్రాతిపదికపై

	1987 ఏప్రిల్	1987 మే
విశాఖపట్నం	358	364
రాజమండ్రి	341	346
ఆదోని	309	319
వరంగల్	327	337
నిజామాబాద్	341	350
ఎమ్.ఆర్.పి. కాంప్లెక్స్	337	346

9-87
Sri Kagga T[illegible]upataiah,
Sanitary Ma[illegible]stry,
Division - 1[illegible]7,
VIJAYAWADA - 520 002.

సి.ఐ.టి.యు. ఆంధ్రప్రదేశ్ కమిటీ తరపున శ్రీ నండూరి ప్రసాదరావుచే నవతా ప్రింటర్సు [illegible]ను పుష్ప ప్రింటర్సులో ముద్రింపబడి 1.1.60/2, ఇఫ్తెకార్ మాన్షన్, హైదరాబాద్-20 నుండి ప్రచురింపబడింది.

	మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KLV01A 213
పుస్తకం పేరు	కాశీకేశలంకం
తారీఖు	24-8-2023
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	25
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	NO
తయారు చేసినది	Mounika
పేజీలు విడదీసినది	Mounika
స్కాన్ చేసినది	Mounika
పరీక్ష చేసినది	MANASA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
స్కాన్ చెయ్యనివి	
తప్పులు	NO
పరిస్థితి	good